Vol I
No. 4

19th February, 1960
(Friday)
30th Magha 1881 S E

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

23 NOV

PART II - Proceedings other than Questions and Answers.

CONTENTS

| | PAGES |
|---|---|
| Business of the House: | [ 99-102 ] |
| Presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Bhoodan and Gramdan Bill, 1958. | [ 103- ] |
| Leave of absence to Sri Ch. Sriranganayakulu, M. L. A. —Granted | [ 103- ] |
| Government Bill: | |
| The Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959. —Passed | [ 103-120 ] |
| The Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1959 —Referred to Select Committee | [ 120-144 ] |

Note:—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[ *Part II – Proceedings other than Questions & Answers* ]

OFFICIAL REPORT

---

*Thirty-seventh day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

***Friday, the 19th February, 1960.***

The House met at Nine of the Clock.

*(Mr. Speaker in the Chair).*

[ Questions and Answers. ]

(See Part I.)

---

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ — సుందరయ్యగారు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చారు. I am posting it to 25th February 1960.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, నేను ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ : అది మంత్రి రామచంద్రారెడ్డిగారిని అడిగి తేదీ తెలుసుకోవాలి.

వ్యవసాయశాఖామంత్రి (శ్రీ యస్. రామచంద్రారెడ్డి) : నేను 25 వ తేదీన ఊరిలో ఉండను. 26వ తేదీన తీసుకొందాము

*Mr. Speaker* :– I am posting Sri Visweswarrao's adjournment motion to 26-2-1950.

శ్రీ జి. గంగారెడ్డి (ముధోలు) : అధ్యక్షా, ఈ భూదాన, గ్రామదాన బిల్లుమీద జాయింట్ సెలెక్టు కమిటీ రిపోర్టు తెలుగులో యివ్వలేదు. తెలుగులో యివ్వకపోతే మాకేమీ తెలియదు. ఒక లక్షమంది ప్రజల తరపున మేమువచ్చి దీనిని తెలుసుకొనకుండాపోతే లాభములేదు. గుడ్డివానిమాదిరి ఉండవలసి వస్తుంది. అందువలన ఈ బిల్లు వాటిమీద సెలెక్టు కమిటీ రిపోర్ట్సు తెలుగులో మాకు యిప్పించాలని ప్రార్థిస్తున్నాను.

ఒక గౌరవసభ్యుడు · 25వ తేదీన మహాశివరాత్రి. ఆదినము సెలవు యిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ . సెలవు యిచ్చారు. అయితే ఆనాడు ఒంటిగంటకు పని ఆయిపోతుంది. ఊరువెళ్ళి రావడానికి టైములేదు. అందువలన ఆ సాయంత్రం హైదరాబాదులో ఉన్న శివాలయములకే వెళ్ళి పూజ చేసుకురావచ్చును.

శ్రీ యస్. కె. లింగం (నందికొట్కూరు-రిజర్వుడు) : యాత్రకు పోయేవారికి కష్టముగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : ఒకరోజు సెలవు యిస్తే ఏమిలాభము ? పూర్తిగా 30వ తేదీకి వాయిదా వేయవలసి ఉంటుంది. అది కుదరదు.

శ్రీ యస్. శ్రీనివాసరావు (తాడెపల్లిగూడెం-రిజర్వుడు) . మాకు ఇక్కడ ఒకటే మైక్ యిచ్చారు; అది దూరుగా ఉన్నది. అటుపైపుకు వెళ్ళితే లైటు అడ్డము వస్తున్నది. అసలే మేము పొట్టివారము. అందువల్ల రెండవ మైక్ పెట్టించమని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ · మీరు పొడుగువారు కండి. (నవ్వు)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, మీ టేబుల్ మీద ఉన్న లైట్ మాకు అడ్డముగా ఉన్నది. Outmoded గా కూడ ఉన్నది. అందముగా ఉండేది పెట్టించండి.

మిస్టర్ స్పీకర్ : అసలే అక్కరలేదు, తీసివేయిస్తాను.

శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచెర్ల) : అధ్యక్షా, శాసన సభ్యులకు వైద్య సౌకర్యాలు కలుగజేస్తూ ఒక G. O. ప్యాస్ చేశారు. అవి గజెటెడ్ ఆఫీసర్సుకు యిచ్చిన facilities వంటివి అన్నారు. గజెటెడ్ ఆఫీసర్సుకు యిచ్చినవి ఏమిటో మాకు తెలియదు. మంత్రిగారితో చెప్పి ఆ రూల్సు యిప్పించండి.

మిస్టర్ స్పీకర్ : ఆ వివరాలు ఇస్తారు. (pause)

మిస్టర్ స్పీకర్ :—తెలుగును అధికారభాషచేసే విషయమునకు సంబంధించి మంత్రివర్గమువారు కొంత అభివృద్ధిచేస్తున్నారు. అందుకు నేను వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. అయితే యికనుంచి మన అసెంబ్లీకి సంబంధించిన వాటిల్లోకూడ నేను ఎక్కువ ఖచ్చితంగా ఉంటాను. ఇక్కడ దాదాపుగా అన్నీ తెలుగులోరావాలి అవతల ఒకవైపున ప్రభుత్వం వృద్ధిచేస్తున్నప్పుడు, ఇక్కడ మన అసెంబ్లీలోకూడ తెలుగులో వృద్ధిచేయాలి. ఎజండా, సెలెక్టుకమిటీ రిపోర్టుకూడ తెలుగులో ఇవ్వాలి దానికి కావలసిన సిబ్బందిని (Establishment) ను వేసుకొనవలెనుగాని, వెనకటివలె అశ్రద్ధగా చేసి చేయక ఉంటే లాభములేదు సభ్యుల కందరికీ కష్టముగనుక ప్రతిదీ. అసెంబ్లీలో జరిగేవన్నీ పూర్తిగా తెలుగులో ఉండాలి. కనుక మంత్రివర్గమువారు వారి ఉద్యోగస్తులు ఇదంతా జాగ్రత్తగా చూడుకొనమని కోరుతున్నాను.—

రెండవది. ప్రశ్నలకు ప్రభుత్వమునుంచివచ్చే జవాబులగురించి : మన రూల్సులో చెప్పినది-ప్రశ్నలకు ప్రభుత్వమునుంచి 21 రోజులలో జవాబులు రావలసియున్నది.

Rule 46 : Notice of Questions : Unless the Speaker otherwise directs (ఇక స్పీకరు otherwise direct చేయదలచుకొనలేదు) members shall give notice of their questions starred or unstarred 28 days before the day or date on which they want the answer. (28 రోజులకు ముందుగా, అనగా వారు ఏరోజున జవాబుకావాలంటున్నారో ఆరోజుకు 28 రోజులు ముందుగా మెంబర్సు ప్రశ్నలు పంపించాలి). Within five days of the receipt of notice of question in the Assembly Office, it shall be admitted and shall be forwarded to the Government and the answers obtained from the Government within 21 days there after. ప్రశ్నవచ్చిన 5 రోజులలో నేను admit చేయాలి. నావద్ద ఎక్కువ ఆలస్యము జరగదు నేను ఊరిలో లేకపోవడం అటువంటిది ఏదైనా కలిస్తే టైము extend చేస్తాను. అటుపైన 21 రోజులలోగా జవాబు వచ్చితీరాలి గవర్నమెంటుకు మేము పంపించిన 21 రోజులలో వారినుంచి జవాబురావాలి. ఒక్కొక్కప్పుడు వారు extension అడుగుతున్నారు. ఎక్కువ అవసరమైన కేసులలో టైము యిస్తున్నాను చాలాచోట్ల 'reject' అంటున్నాను. ఆ విధంగా వ్రాసినప్పటికీ జవాబులు పంపించుటలేదు. కనుక నేను ఒక రూలు పెట్టబోతున్నాను. గౌరవ సభ్యులు పంపించే ప్రశ్నలు మా ఆఫీసులో ఎడ్మిట్ అయి గవర్నమెంట్ డిపార్టుమెంట్సుకు పంపగానే 21 రోజులు అయిపోతుంది. ఆపైన రెండు మూడు

రోజులు చూస్తాను. తర్వాత-జవాబులు వచ్చినా, రాకపోయినాసరే, ఆ ప్రశ్నలు బల్ల మీద తీసుకువచ్చి పెడతాను. స్ట్రిక్ట్‌గా 21 రోజులుకాగానే, ఒకటి రెండు రోజులు చూసి, జవాబు వచ్చిందా, లేదా, అనేదాంతో సంబంధంలేకుండా, ఆ ప్రశ్నలను బల్లమీద పెడతాను. ఆ ప్రశ్నలకు జవాబు వచ్చిందా లేదా అన్నదానితో మాకు సంబంధము లేదు. కాబట్టి గౌరవనీయులగు మంత్రులు తమ డిపార్టుమెంట్స్ మీద సరైనటువంటి బందోబస్తు చేసి, 21 రోజుల లోగా జవాబు వచ్చేటట్లు చేయండి. ప్రశ్నలు పంపించిన ఐదారు నెలలకు జవాబులు వచ్చి లాభం లేదు

*శ్రీ ఆర్ నారాయణ రెడ్డి (భోనగిర్) · అధ్యక్షా, ఇవాళ పత్రికలలో ఒక వార్త వచ్చిందండి. అనంతశయనం అయ్యంగార్ పార్లమెంట్‌లో ఒక రూలింగ్ ఇచ్చినట్లు ఒక వార్త వచ్చింది. పార్లమెంట్‌లో ప్రశ్నలకు జవాబులు రావటానికి పది రోజులే టైమ్ ఇస్తారనుకోండి. ఇంకో విషయం కూడ అనంతశయనం అయ్యంగార్ చెప్పారు ఆస్ట్రేలియాలో ఏదో పద్ధతి ఉన్నదట ఏ ప్రశ్నకైనాసరే, మంత్రిగారు తప్పకుండా జవాబు ఇవ్వటానికి సిద్ధముగా ఉండవలెను. పార్లమెంటరీ క్వశ్చన్స్ వేస్తే "మా దగ్గర జవాబులేదు" అని మంత్రిగారు చెప్పే అవకాశం లేదు. వారి డిపార్ట్‌మెంట్ మీద వారికి అంత హోల్డ్ ఉండాలని అనంతశయనంగారు చెప్పారు, కొందరు పార్లమెంట్ సభ్యులు దానిని ప్రశంసించినట్లు ఇవాళ పత్రికలలో వార్త వచ్చింది. ఆ పద్ధతి మీరు కూడ ఆలోచించండి ఇక్కడ మంత్రులను పార్లమెంటరీ క్వశ్చన్స్ వేస్తే, మా దగ్గర జవాబు లేదు అని చెప్పి, దాటేస్తూఉంటారు మన మంత్రులకు వారి డిపార్ట్‌మెంట్స్ మీద తగినంత హోల్డ్ లేదు. వారి డిపార్ట్‌మెంట్స్ సంగతి వారికి తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నవి. పార్లమెంట్‌లో ప్రశ్నలు పంపిన పది రోజుల తర్వాత జవాబు ఇస్తారు. ఇక్కడ 28 రోజులు టైమ్ ఇచ్చినా, జవాబులు రావటానికి, ఐదారు నెలలు పడుతోంది. ఈ విషయంలో మీకు ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తి చేశాము. మీరు కూడ గట్టిగానే చెబుతున్నారు. కాని మంత్రులు మాత్రం ఏమాత్రం శ్రద్ధ తీసుకొన్నట్లు అగుపడటం లేదు. అందుచేత మీకు మరొక పర్యాయము విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను కూడ అనేక పర్యాయాలు చెప్పాను. నా చేతిలో ఉన్నది ఇది. ఇక ప్రశ్నలకు జవాబు వచ్చినా, రాకపోయినాసరే, ఆ ప్రశ్నలు యీ హౌస్‌లో మీ ఎదుటకు వస్తాయి. రెండవ విషయం ఏమంటే, యీ సెషన్‌లో వచ్చిన ప్రశ్నలకన్నింటికీ, యీ సెషన్‌లోనే జవాబులు వచ్చేటట్లు జరగాలిగాని, ఒక సెషన్‌లోని ప్రశ్నలు ఇంకో సెషన్‌లో రావటములో అర్థములేదు.

*Presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Bhoodan and Gramdan Bill, 1958.*

*Sri K. V. Ranga Reddy :* Mr. Speaker sir, I beg to present the Report of the Joint Select committee on the Andhra Pradesh Bhoodan and Gramdan Bill, 1151.

*Mr. Speaker* : Raport presented.

ఈ బిల్లు కన్సిడరేషన్‌లోకి తీసుకొనే లోపల, దీని తెలుగు కాపీ కూడా పంపించండి.

*Leave of absence to Sri Ch. Sriranganayakulu,* M. *L. A.*

*Sri K. Vijayabhaskara Reddy :* Sir, I beg to move: "That under Rule 265 of the Andhra Pradesh Assembly Rules, leave of absence be granted to Sri Ch. Sriranganyakulu, M. L. A , as he is ill "

*Mr. Speaker :* Motion moved.

Mr. *Speaker :* The question is :

"The under Rule 265 of the Andhra Pradesh Assembly Rules, leave of absence be granted to Sri Ch. Sriranganayakulu, M. L. A., as he is ill "

The motion was adopted

GOVERNMENT BILL

*The Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959.*

Mr. *Speaker* : We shall now take up the discussion on preservation of Private Forests Bill. Sri V. Visweswara Rao who was the last speaker yesterday will continune.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): మంత్రిగారు మొన్న యీ బిల్లును ప్రవేశ పెట్టారు. మొన్ననే కొన్ని విషయాలు నేను ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాను. ఈ బిల్లులో ఉన్నటువంటి క్లాజులు చాలా అస్పష్టంగా ఉన్నవి. ఏమైనప్పటికి,

ఇప్పటికైనా యీ బిల్లు రావటం మంచిది అని అనుకొంటున్నాను జమిందార్లు అందరూ, తమ ఏరియాలోని అడవులన్నీ స్వాధీనము చేసుకోవటము, అడవులను కొట్టివేయటము, పట్టాలకు ఇవ్వటము, అమ్ముకోవటము జరిగింది. చాలా జమిందారీ ఏరియాల్లో, ఎస్టేట్స్ ఎంక్వయిరీ, సెటిల్‌మెంట్ కూడ పూర్తి అయిపోతున్నది. కాబట్టి ప్రయివేటు అడవులను కాపాడటానికి యీ చట్టము లేదు అనేది స్పష్టంగా అగుపడుతున్నది.

ఇంకో విషయము మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టులో 15వ సెక్షన్ క్రింద కొంతమంది భూస్వాములకు, పెద్దపెద్ద భూస్వాములకు పట్టాలు ఇవ్వటము జరిగింది. ఐదు వందల ఎకరాల అడవి భూములకు పట్టాలు ఇవ్వటము జరిగింది. వాటిని ప్రయివేట్ ఫారెస్ట్‌క్రింద గవర్నమెంట్ వారు ప్రకటించకుండా, జమిందార్లు ఆ అడవిని కొట్టేసుకోవటానికి వారికి పూర్తి సౌకర్యాలు కలుగజేయటము జరిగింది. ఒక ప్రక్కన "ప్రొటెక్షన్ ఆఫ్ ప్రయివేట్ ఫారెస్ట్స్" అన్న పేరుతో ఒక చట్టం తీసుకువచ్చి, రెండవ ప్రక్కన ప్రయివేట్ ఫారెస్ట్స్‌ను రక్షించటానికి తటపటాయించటం జరుగుతోంది.

కృష్ణాజిల్లాలో జమిందారీ ఫారెస్టులు చాలా ఉన్నాయి. ఇది వరకు వేల సంఖ్యలో ఉన్న జమిందారీ ఫారెస్టుల్లు ఇప్పుడు వందల సంఖ్యలోకి దిగజారాయి. ఇంకా కొన్ని రోజులు పోతే, పదుల సంఖ్యలోకి జమిందారీ ఫారెస్టులు తగ్గిపోయే ప్రమాదము ఏర్పడుతుంది. జమిందారీ ఎబాలిషన్ చట్టం వచ్చిన తరువాత యీ ఫారెస్ట్స్ కొట్టివేయటము జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే జమిందారీ ఫారెస్టులను యీ చట్టం క్రింద కాపాడడానికి పూనుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ షేక్ మౌలాసాహెబ్ (ఉదయగిరి) : అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడు ప్రయివేటు అడవులకు సంబంధించిన బిల్లు ప్రతిపాదించారు. ఎవరో కొందరు వ్యక్తులకు చెందిన ఫారెస్టులను ప్రయివేట్ ఫారెస్టు అంటారు. జమిందారులకుగాని, ఇతర వ్యక్తులకుగాని చెందిన అటువంటి అడవులను ప్రభుత్వము స్వాధీనము చేసుకొనుటకొరకు యీ బిల్లును తెచ్చుట న్యాయమే. అయితే మా నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి సంస్థానమునకు చెందిన ఎస్టేటు గ్రామాదుల అడవులన్నీ కూడా అక్కడి వ్యక్తులకు చెందినవి కావు. అవి అక్కడి ఎస్టేటు దార్లకు చెందినవి కావు. అవి ప్రయివేటు అడవులు. అంటే అవి గ్రామమమ్మదికి సంబంధించిన అడవులు. అంటే గ్రామ సముదాయానికి సంబంధించిన, గ్రామంలోని వారందరికీ సంబంధించిన అడవులు అవి. ఇదివరకు ఆ ప్రాంతం మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు, ఆ మద్రాసు

గవర్నమెంట్‌వారు ఒక చట్టం చేశారు, తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు జరుపబోతున్న యీ బిల్లుకు, మద్రాసు గవర్నమెంట్‌వారు అప్పుడు చేసిన చట్టానికి చాలా వ్యత్యాసము ఉన్నది. ఇదివరకు మద్రాసు గవర్నమెంట్‌వారు చేసిన చట్టం ప్రకారం, ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్టేట్స్‌లో జమిందార్లకు ఉన్న అడవులన్నీ ప్రభుత్వ స్వాధీనము అయినవి ఆంధ్రలో ఉన్న యీ వెంకటగిరి సంస్థానానికి సంబంధించిన అడవులు మాత్రం వారి స్వాధీనంలోకి రాలేదు. ఆ అడవులు గ్రామ ఉమ్మడికి సంబంధించినవి. వారు గవర్నమెంట్‌కు పేష్‌కిస్తు కట్టే ఆచారము ఉందికాబట్టి ఆ పేష్‌కిస్తుకు బదులు కొంత వన్నురూపంలో గవర్నమెంట్‌కు డబ్బు వచ్చుట కొరకు ఆ భూమిని ఎవరికైనా పట్టా ఇద్దామంటే— ఒక వ్యక్తికి పట్టా ఇవ్వటానికి వీల్లేకపోయింది. కాబట్టి ఆ అడవికి సంబంధించిన భూములను ఆ గ్రామ సముదాయానికి పట్టాఇస్తే, వాళ్ళ దగ్గరనుండి కొంత డబ్బు పుల్లరిరూపంలోనో, మరొక రూపంలోనో వసూలు చేసుకోవచ్చుననే ఉద్దేశ్యంతో ఆ అడవిపై మీకు ఉన్న హక్కును రక్షిస్తామని అప్పటి మద్రాసు గవర్నమెంట్‌వారు హామీ ఇచ్చారు. ఆ గ్రామాదులవారే అక్కడి అడవులలో పశువులను మేపుకొనేది. ఆ గ్రామాదుల వారే వారికి కావలసిన కర్ర కలప తెచ్చుకొనేది. కాబట్టి ఆ రైతుల మొత్తం మీద ఉమ్మడిన, వారిదగ్గర నుండి పేష్‌కిస్తులకుగాను కొంత డబ్బు పుల్లరి రూపేణా ఆ రాజాగారికి ఇస్తూ వచ్చారు. అప్పుడు ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టు మద్రాసు గవర్నమెంట్‌వారు పాస్‌చేసినపుడు వారు ఒక విషయం చెప్పారు. "మీ ఎస్టేటు గ్రామాదుల రైతులు ఇదివరకటినుండి అనుభవిస్తున్న సౌకర్యాలకు ఎట్టి భంగము లేకుండా, మీ హక్కులను కాపాడుతాము" అని హామీ ఇచ్చారు. ఆ హామీ అప్పుడు ఫోర్ట్‌సెంట్‌జార్జ్‌గెజిట్‌లో ప్రకటించారు. దరిమిలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడింది. తరువాతకూడ—అక్కడి రైతులు ఫారెస్ట్ ఆఫీసర్స్‌యొక్క దోపిడికి గురికాకుండా ఉండటానికి ఫారెస్ట్ మంత్రిగారి అధ్యక్షతన, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్‌గారితో శాసనసభ్యులతోకూడిన ఒక కమిటీ ఏర్పడింది. ఆ కమిటీవారు కొన్ని నిబంధనలతో ప్రిసిడెంట్స్ పాస్‌చేశారు. ఆ ప్రిసిడెంట్స్‌లో అక్కడి రైతుల క్షేమంకొరకు, అక్కడ ఏ విధమైన తగాదాలు లేకుండా చేయాలని ఒక తీర్పు ఇచ్చారు. దానిని గురించి నేను అనేకసార్లు ఇక్కడ ఉపన్యాసాల ద్వారా ప్రభుత్వానికి సలహా ఇచ్చాను. కాని ప్రభుత్వం గుర్తించకుండా పోయింది. తరువాత- ఎగ్రికల్చరల్ సెక్రటరీగారి దగ్గర నుండి ఒక లెటర్ వచ్చింది. అక్కడ ఉన్న శాసనసభ్యులను ముందు ఉంచుకొని, అక్కడ ఉన్న గ్రామ రైతులను ముందు వుంచుకొని, పెద్ద మనుష్యుల సమక్షములో, ఎప్పటికీ ఏ తగాదాలు, కష్టాలు రాకుండా ఉండుటకు, న్యాయసమ్మతమైన పద్ధతిలో ఒక గైడ్‌లైన్ కొట్టించమని గవర్నమెంట్ లెటర్‌లో ఉంది.

ఆనాడు శాసన సభ్యుల కమిటీలో చేసిన తీర్మానాన్ని ధిక్కరించి గవర్నమెంటువారు ప్రవర్తించినారు. ప్రభుత్వం Forest Department వాళ్ళ చేతులలో ఉన్నదా, ప్రజాప్రతినిధులుగా వచ్చే శాసనసభ్యులచేతులలో ఉన్నదా అనేది వ్యక్తం కావాలి. Forest department వాళ్ళు శాసన సభ్యులను ధిక్కరించి ప్రవర్తించారు. Guide line ప్రాంతంలోని రైతులందరు కృంగి పోతున్నారు. లంచాలుతీసుకుని guide line ఊరి పొలిమేరల గుండా కొట్టారు. అది ఒక పద్ధతిలో లేదు. ఆ line దాటితే reserve అంటున్నారు. అనేక కేసులు పెట్టారు. లేని అధికారం వహించారు. ప్రభుత్వబలం మన చేతులలో ఉన్నదిగదా అని చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ఆ అడవులమీద హక్కు రైతులదే నని Government orders ఉన్నాయి. ఆంధ్రలో నెల్లూరు జిల్లాలో వెంకటగిరి estate జమిందారుగారికి సంబంధించిన గ్రామాలు గవర్నమెంటువి అయినాయి. అక్కడ ఆ రైతులయొక్క హక్కులను కాపాడాలి హిందూదేశం మొత్తంమీద యింత దామాషా అడవులు ఉండాలని ఉన్నది. మనం క్రొత్తగా రాజ్యానికి వచ్చాము. మనకు అంతలావు తెలివితేటలు లేవు మాకు ఆ వివరాలు తెలియవు అని అనవచ్చు మనకు తెలియకపోయినా మనకంటె ముందు 200 సంవత్సరాలు పరిపాలించిన ఇంగ్లీషువాళ్ళ తెలివినైన ఉదాహరణకు తీసుకుని ఎన్నో వంతు విస్తీర్ణం ఉండవలెనో ఆ దామాషాపైన పెట్టమని కోరుతున్నాము. ఆరకంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడ పెట్టమని కోరుతున్నాను అడవి ఉన్నచోట్లనయినా ఆ దామాషా పెట్టమని అనేకసార్లు సూచించాము దానికి ఏమి జవాబు యివ్వలేదు. దానినిగురించి గవర్నరుగారికి, ముఖ్యమంత్రిగారికి, తదితర మంత్రులకు టెలిగ్రాములు యిచ్చాము, గవర్నరుగారి దగ్గరనుంచి letter వచ్చినది. అప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు రెండుసార్లు letter వ్రాశారు. కాని సంప్రదింపులు ఏమి జరగ లేదు. Reminder లు కూడ యిచ్చినారు. కీ. శే. కళా వెంకటరావుగారు "1958 సంవత్సరంలో Cabinet పరిశీలించింది. నువ్వు చెప్పేది న్యాయం. ఒక దిశన కంచెలన్నీ రద్దుచేసి అనాధీనమని పోరంబోకుకు అని మేము స్వాధీనం చేసుకుంటూ ఉంటిమి. ఒక దిశలో యిదంతా reserve చేసి forest అని అంటూ ఉంటిమి. దీనివల్ల గ్రామాలకు నష్టం కలిగేమాట యదార్థము. ఇందుకుగాను ఏదో ఒక నిర్ణయం చేయడానికి నిశ్చయించాము. మీరు అగ్రికల్చరల్ మంత్రిగారితో మాట్లాడండి. నువ్వు అసెంబ్లీలో కూడ 1959 డిశంబరు 17వ తేదీన ఉపన్యాసం యిచ్చావు దానికి సంబంధించిన letter యివ్వు" అన్నారు. ఇచ్చాము. Further action అన్నారు. ఇంతవరకు ఏమి లేదు. దరిమిల 1959, జనవరి 24వ తేదీన joint inspection చేద్దాము అని Forest Department అధికారులు నాకు register మూలకంగా

తెలుపుతూ వచ్చారు Joint inspection అనేది అర్థరహితంగా ఉన్నది. ఎందుకు నేను మీ వెంట రావాలి? మీరు చేసే దౌర్జన్య చర్యలను, అక్రమ చర్యలను బలపరచడం కొరకు రావాలా? న్యాయ సమ్మతంగా గ్రామ విస్తీర్ణంలో 16వ వంతు, లేక 12వ వంతు అనే దామాషాపైనగాని లేక దేశంలో జరుగుతున్నటువంటి పద్ధతులలో అడవులను ఏర్పాటు చేయడానికిగాని మీరు ఒప్పుకునేటట్లయితే వస్తానని ఏడు పేజీల ఉత్తరమును registered post లో పంపించాను. దానికి జవాబు రాలేదు. జమీందారుల, ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన అడవులు ప్రభుత్వం వశం కావాలిగాని, గ్రామాలకి ఉమ్మడిగా ఉండే అడవి ప్రభుత్వవశంచేస్తే గ్రామాలు నష్టపడాల్సివస్తుంది. "జమీందారులకు పరిహారం యివ్వాలి, మేము ఎక్కడనుంచి తెచ్చేది. మాకు నష్టం వస్తుంది" అని ప్రభుత్వం తలిస్తే, ఇదివరకు జమీందారులు ఎలా వసూలు చేస్తున్నారో పశువుకు 4 అణాలు, 6 అణాలు, 8 అణాలు వంతున పుల్లరిమాదిరిగా వసూలుచేసి యివ్వడం న్యాయం. ఇప్పటికైనా ఏ తగాదాలు లేకుండా గవర్నమెంటు ఆర్డర్సు ప్రకారం ఆ గ్రామరైతులయొక్క ఒప్పందంతో గ్రామాలన్నీ నిర్ణయాలుచేసి, వాళ్లు ఎట్టి కష్టాలకు గురికాకుండా కాపాడతారని ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు మీకు నా హృదయపూర్వక వందనములు సమర్పిస్తున్నాను.

*శ్రీ డి. రామబ్రహ్మం (కుప్పం) :— అధ్యక్షా, Private Forests Bill తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉంటుంది. జమీందారీ అడవులను, ఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకముందు reserve forest లకు, వ్యవసాయ భూములకు మధ్య ఒక belt area అని unreserves అని ఉండేవి. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత తగిన అజమాయిషీ లేకుండా unreserves అంతా పూర్తిగా నాశనం చేసి వానిలో వ్యవసాయం ప్రారంభించి తుదకు పశువులు మేపుకోడానికి కూడ వీలులేనటువంటి పరిస్థితులు తెచ్చిపెట్టారు. ప్రభుత్వానికి ఎన్నిమార్లు మొరపెట్టుకున్నప్పటికి యింతవరకు దానిపైన తగిన చర్య తీసుకోలేదు. అది యిప్పుడు రెవెన్యూ స్వాధీనంలో ఉండడంవల్ల తగునైన తనిఖీ లేక వారి పరిపాలనలో నాశనమై పోయిందని చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దేశంలో 33% అడవుల పెంపకం ఉండాలని ప్రభుత్వం చెబుతూ, unreservesను నాశనం చేస్తూఉంటే ఊరికే చూస్తూ ఊర్కోవడం సబబైన విషయం కాదు. Reserve forest లకు వ్యవసాయభూములకు మధ్య మైలు విస్తీర్ణం unreserve లు ఉండేవి. జమీందారుల కాలంలో కూడ దానిని కాపాడుతూ వచ్చారు. ఇప్పుడుకూడ unreserve forest ను Forest Department వారి అజమాయిషీలో పెట్టుకొని ఉచితంగా పశువులు మేపుకోటానికి కట్టె కంప ఉచితంగా

తెచ్చుకోడానికి అనుమతి ఇచ్చి దానిని maintain చేస్తూ reserve forest కు ఎలాంటి హాని కలుగకుండా కాపాడేటందుకు belt area ను maintain చేయాలి. దానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ ఎ. బాపినీడు (కొవ్వూరు) :- అధ్యక్షా, Private forest ల విషయమై గత అయిదు సంవత్సరాలనుంచీ మొరపెట్టుకుంటే ఒక అంగుళమైన మంచిలోకి వచ్చినదా అంటే ఏమి లేదని చెప్పడానికి నేను చాల చింతిస్తున్నాను Estate లను తీసుకున్న తరువాతకూడ జమిందారులు writ లు ఉన్నాయని గాని, లేకపోతే వేరే విధంగాగాని ఇంకా రోజా పర్మిట్లు అమ్ముకుంటూ, Private forest లలో ఉన్న కలప అమ్ముకుంటున్నారని చెప్పడానికి సందేహంలేదు. ఈ విషయం నేను చాలసార్లు మొరపెట్టుకున్నాను. 10, 12 ఏళ్ళు అయినప్పటికి పోలవరం తాలూకాలో కొన్ని estate లలో జమిందారులు యింకా monopoly చేసుకుని అడవులు కొట్టుకుంటూనే ఉన్నారు. ఎండుపుల్లు కొట్టుకోవచ్చునని, పడిపోయిన చెట్లు కొట్టుకోవచ్చునని ఒక clause ఉన్నది. కాని వీరు బ్రతికిఉన్న చెట్లను. మంచి మంచి టేకుచెట్లను కొట్టుకుపోతున్న సంగతి అందరికీ తెలిసినదే. మేము వ్రాతపూర్వకంగా కూడ యిచ్చాము. దానికి enquiry జరిగిందో, లేదో మాకు తెలియదు. ఈ దొంగతనాన్ని అరికట్టవలెనని మనవిచేస్తున్నాను. ఈ విధంగా జమిందారులు తీసుకు పోవడానికి Forest department వారి మద్దతుకూడ ఉంటుందని చెప్పడానికి ఏమి సందేహంలేదు. Forest department వారి మద్దతు లేకపోతే వీరు తీసుకుపోవడానికి అవకాశం ఉండదు.

అంతేగాక private forest లో యింకను అనేక యిబ్బందులు ఏర్పడుతున్నవి. రైతుల స్వంత చేలలో వున్నవికూడా private forest లో కొట్టుకువచ్చారని Forest Department వారు, Revenue Department వారు వారినుండి ధనము వసూలుచేస్తూ, స్వలాభమును పొందుతున్నారు. ఈ విధమైన అక్రమాలు అనేకం జరుగుతున్నవి. Private forest లో కొట్టుకున్నప్పటికి, లారీకి రు. 25, 30ల వరకు తహసిల్‌దార్లు రెవిన్యూ యినస్పెక్టర్లు వసూలుచేస్తున్న మాట వాస్తవం. ఈ విషయంకూడా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. కాని చర్య ఏమీ తీసుకొనబడలేదు. ఈ విధంగా మనముందు అనేక అక్రమాలు జరుగుతుంటే అరికట్టలేని దుస్థితిలో ప్రభుత్వం వుందనే విషయములను చెప్పుటకు ఎంతో విచారపడుతున్నాను. రైతుకు యీనాడు ఎటువంటి సౌకర్యము కలుగుటలేదు. Private forest నుండి రైతుకు పుల్ల యివ్వడమనే మిషతో ఫారెస్టు డిపార్టుమెంటువారు కంట్రాక్టర్లను నియమించి అక్రమ లాభాలను పొందడం జరుగుతున్నది. వ్యవసాయదారుడికి పనికివచ్చే తూపులను వేలం పెట్టేటప్పుడు

అందులో ఫారెస్టు డిపార్టుమెంటు మిలాఖతు అయి, దానిని ప్రైవేటు కంట్రాక్టర్లకు యిచ్చివేయడం జరుగుతున్నది అందువలన యిది రైతులకు అందుబాటులో లేక పోవడం జరుగుతున్నది. Forest Department చేసే యీ మిలాఖతును, కుమ్మక్కులను అరికట్టితేనే తప్ప రైతులకు సౌకర్యము కలుగదని మనవి జేస్తున్నాను రైతులు పర్మిటు గలిగి కర్రను కొట్టుకున్నప్పటికి ఆ కర్ర అసలు ఖరీదుకంటే ఎక్కువ మామూళ్ళను వసూలుచేయుట జరుగుతున్నది. పుల్లరి విషయములోకూడ చాలా యిబ్బందులు కలుగజేస్తున్నారు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం తాలూకాలో వెదురు, కలప మొదలగునవి మాజీ జమీందారులు అమ్మకొనడం జరుగుతున్నది. అక్కడికి సి ఐ.డి. లను పంపి, ప్రభుత్వం అన్ని విషయాలు తెలుసుకొనవలసి యున్నది. ఈ Forest Department అధ్వర్యం దీనిమీద ,తీసివేసినను (ఎలాగూ రెవిన్యూ డిపార్టుమెంటు వున్నది గనుక) కొంత మేలు కలుగవచ్చునను అభిప్రాయములను వెలిబుచ్చుతూ, యీ అవకాశమును కలుగజేసినందుకు తమకు ధన్యవాదములు తెలుపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): అధ్యక్షా, కాంగ్రెసు పార్టీకి సంబంధించిన మిత్రులు చాలామంది మాట్లాడినారు వారి ఉపన్యాసములను పరిశీలించినట్లయితే ప్రైవేటు ఫారెస్టుయొక్క పరిపాలనలో రైతులకు ఎటువంటి నష్టములు కలుగుచున్నవో వివరముగా తెలియగలవు; లంచగొండితనము యొక్క విశృంఖలవిడితనము ఎంతగా నున్నదో తెలియగలదు. వాటినిగురించి, నిజానికి, నేను ఎక్కువగా చెప్పనవసరములేదు. అయినప్పటికి కొన్ని ముఖ్య విషయములు నేను కూడ మనవిచేస్తాను. సాధారణంగా మన ప్రభుత్వం ఏ సవరణ తీసుకొచ్చినా, ఏ అక్టును చేసినా చాలా ఆలస్యంగా, పరిస్థితులు అందనంతటి విపరీతంగా పెరిగి పోయిన తరువాత చేయడం జరుగుతూంది. ఈనాటి యీ చర్చకుకూడా నేను నా సంతోషమును తెలుపుచున్నాను. ఎంతో ఆందోళన జరిగింది. మొట్టమొదట ఈ ప్రైవేటు ఫారెస్టు ప్రొటెక్షను అక్టును తీసుకొచ్చినవారు శ్రీ కరంత్ గారు. ఆనాడు జమీందారులు తమ ఫారెస్టులను కొట్టివేసి అమ్ముకొనడం, కంట్రాక్టర్లకు యిచ్చుకొనడం, వారు ప్రజలను బాధించడం జరుగుతుండేది. నాడు యిందుకు గాను మొదటిసారిగా చిత్తూరు జిల్లాలలో పెద్ద ఆందోళన జరిగింది. అలాగే, తరువాత, నెల్లూరు మొదలైన ప్రాంతాలలో ఆందోళన జరిగినప్పుడు శ్రీ కరంత్ గారు దీనిని తీసుకొచ్చారు. అప్పటికప్పుడు Anti-alienation Bill తీసుకొచ్చినప్పటికి, దానికి వ్యతిరేకంగా ముందు dates వేసి జమీందారులు—తమ దగ్గరే రికార్డులు వుంచుకున్నారు. గనుక—1947వ సంవత్సరానికి ముందే పట్టాలు యిచ్చినట్లుగా వ్రాసుకున్నారు. దానితరువాత మరల తెలంగాంణలో ఆందోళన రావడం,

తత్ఫలితంగా యీ సవరణ తీసుకురావడం జరిగింది. అయితే, నేను యింతకు ముందు చెప్పినట్లు, యిప్పటికే రైతులకు ఎంతో నష్టం జరిగింది

ఈ సందర్భంలో రెవిన్యూ మంత్రిగారి దృష్టికి నేను రెండు, మూడు విషయాలు తీసుకువస్తాను. రెవిన్యూ రిజర్వులన్నీ రెవిన్యూ డిపార్టుమెంటువారు జాగ్రత్తగా prote t చేయాలి. రెవిన్యూ డిపార్టుమెంటువారు శ్రద్ధ తీసుకొనక పోవడంవలన కొన్నిచోట్ల అడవులను కొట్టివేయడం, బొగ్గుచేసి వేయడం జరుగుతున్నది. ఒక్క పుల్లకూడా మిగలడంలేదు. అందుకు శ్రీ రామబ్రహ్మంగారి ఉపన్యాసమే సాక్ష్యం. ఎందువలన రెవిన్యూ డిపార్టుమెంటువారు un-reserves ను protect చేయలేక పోతున్నారో నాకు అర్థం కావడంలేదు. ఇక మీదటనైనా అందుకు తగు ప్రయత్నములు చేస్తారా, లేదా అని నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

కొంతమంది రైతులు సుమారు నలభై యాభై ఏళ్ళనుండి శివాయిజమా క్రింద సాగుచేసుకుంటున్న భూములున్నవి. ఈ నాడు రైత్వారీ ప్రాంతాలలో శివాయిజమా సాగుచేసుకుంటున్నవారు దర్ఖాస్తులు పెట్టుకుంటే తప్పనిసరిగా వారికి పట్టాలు వస్తాయి. కాని జమీందారీ ప్రాంతాలలో ఈ Forests Protection Act అమలుజరిపినందువలన వచ్చిన చిక్కేమంటే—శివాయిజమా సాగుక్రిందవున్న భూములన్నీ forestsలో కలిపివేయబడినవి Forest administration కు సంబంధించి ఆ భూములవలన ఎటువంటి అంతరాయమైనా కలిగితే వీటిని రైతులు వదులుకోక తప్పదనుకోండి. కాని అడవులకు ప్రక్కగావుండి, అటవీ పరిపాలనకు ఎటువంటి అంతరాయమును కలిగించని భూములనుకూడా అడవులలో కలిపితే యింక వారికి పట్టాలు ఎలావస్తాయి? అవన్నీ రిజర్వులుగా notify అయిన తరువాత యిప్పుడు డి-రిజర్వులు చేయవలయునన్న వీలున్నదా? ఈ విషయం మంత్రిగారు ఆలోచించలేకపోతే రైతులకు ఎంతో నష్టం కలుగుతుంది. పది ఏళ్లుగా వరుసగా సాగుచేసుకుంటున్నవారు వున్నారు. వారివద్ద రశీదులుకూడా వున్నవి. అటువంటి వాటిని డి-రిజర్వుగా చేయుటకు ఒక general ruleను తయారు చేయవలసిన అవసరమున్నదని తెలుపుతున్నాను. లేకపోతే రైతులకు తీవ్రమైన నష్టమేర్పడుతుంది. రెవిన్యూ డిపార్టుమెంటువారు యీ విషయంలో శ్రద్ధ తీసుకొనవలయునని ప్రత్యేకంగా కోరుతూ మీవద్ద సెలవు తీసుకుంటున్నాను

*శ్రీ యస్. రాజేశ్వరరావు (ములుగ్): అధ్యక్షా, వరంగల్లు జిల్లాలో చాలమంది భూస్వాములకు వేలకొలది ఎకరాల విస్తీర్ణంగల ప్రైవేటు ఫారెస్టు

లున్నవి. రైతులు తమ పశువులను ఎక్కడ మేపుకున్నా, కర్ర తీసుకున్నా, వారి నుండి విపరీతమైన డబ్బులు తీసుకొనడం లేకపోతే కేసులు పెట్టడం జరుగుతున్నది. అంతేగాక యింతకుముందు వారు విపరీతంగా కర్రను కొట్టివేసి ఫారెస్టు రూపమే లేకుండా చేసివేస్తుండేవారు. అంతేగాక ప్రభుత్వ భూములనుకూడా కొంతభాగం తమ అడవులలో కల్పుకొనడం జరిగింది. నా నియోజకవర్గం.ములుగులో—రెండు వేల ఎకరాలవరకు తమ ఫారెస్టులో కలుపుకున్న వుదాహరణలున్నవి. ఆ విషయాన్ని సెటిల్మెంటు లెక్కలుకూడా నిరూపించగలవని అనుకుంటున్నాను. ఇప్పటికే యింకా కొన్ని కేసులు కోర్టులో నడుస్తున్నవి. మా తాలూకాలో చక్రవర్తి అనే ఒక భూస్వామి ప్రభుత్వముయొక్క ఎంతో భూమిని తన స్వంత ఫారెస్టులో కలుపుకొని, అక్కడ పశువులు మేపుకొనేకి వారినుండి పశువు ఒక్కంటికి రెండు రూపాయలు చొప్పున వసూలుచేస్తాడు. కర్ర తీసుకుంటే బండికి పదిరూపాయల చొప్పున వసూలుచేస్తాడు. ఆ అడవికొట్టి బొగ్గుగా కాల్చి అమ్ముకుంటున్నాడు. మేము ఈ విషయాన్ని అటవీ శాఖాధికారులకు చెప్పినప్పటికి, వారు ఎటువంటి చర్యను తీసుకొనలేదు. వివరములు రెవిన్యూ డిపార్టుమెంటుకు పంపాము; వారూ చర్య తీసుకొనలేదు. ఇదివరకు కీ. శే కళా వెంకటరావుగారు యీ భూములను భూస్వాములనుండి తీసుకొని, పేద ప్రజానీకానికి పట్టాలు యిస్తామని యీ వేదికపై చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆయా ప్రభుత్వ భూములను తీసుకుని, కనీసం, అందులో ప్రజలు పశువులను మేపుకొనడానికి బంచరాయిగా వుపయోగపడే దానికొరకు అవకాశము కలుగజేస్తే బాగుంటుంది.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన సవరణ బిల్లును బలపరుస్తున్నాను. కాని, ఉన్న చట్టమును సరిగా అమలు చేయడం లేదని వారికి మనవి చేస్తున్నాను. ఇదివరకు నెల్లూరు జిల్లాలో ప్రభుత్వంవారు ఎస్టేటులను తీసుకున్నప్పుడు వెంకటగిరి జమీందారీకి చెందినవారు అక్కడవున్న ఫారెస్టులన్నీ తమవేనని హైకోర్టులో రిట్ చేశారు. అందువల్ల ప్రభుత్వానికి ఆ ఎస్టేటు మీద ఖచ్చితమైన హక్కు ఏర్పడలేదు. కాని, ప్రిజర్వేషన్ ఆఫ్ ప్రయివేట్ ఫారెస్ట్సు ఆక్టు క్రింద వాటిని ప్రొటెక్టు చేయవలసిన అవసరం ఉందేమో. కాని హైకోర్టు స్టే వెకేట్ చేసి, ప్రభుత్వానికి దఖలు పరచేలోపల పెద్దపెద్ద ఫారెస్టులను జమీందారులు స్వేచ్ఛగా అమ్ముకున్నారు. అడవులవన్నింటినీ కూడ నాశనం చేశారు. అడవులలో చెట్లు అనేవి లేకుండా కేవలం రాళ్లు, మట్టి మాత్రమే మిగల్చడం జరిగింది. ప్రిజర్వేషన్ ఆఫ్ ప్రయివేట్ ఫారెస్ట్ ఆక్టు ఉన్నప్పటికినీ, ఇప్పుడు శ్రీ బాపినీడు, రాజేశ్వరరావుగారలు చెప్పినట్లు ఎక్కడా అమలు జరగడం లేదు. ఈ ఆక్టును అమలు చేస్తేనే ఆక్టు చేసిన ఫలితం వస్తుంది. అందువల్ల, చట్టము సమలు

చేయుటకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోడానికి పూనుకోవలసిన అవసరం ఉన్నది. ఈ చట్టమును అడ్మినిష్టర్ చేసేది ఫారెస్ట్ డిపార్టుమెంటు. కాబట్టి, ఆ శాఖపైన ప్రభుత్వం వారు తగు నిఘావుంచి, ఏవిధంగా కూడా ఫారెస్ట్సు నాశనం కాకుండా వుండేందుకు తగుచర్యలు తీసుకోవాలి, మంత్రిగారు యీ విషయాలను జాగ్రతగా ఆలోచించి తగు కట్టుదిట్టాలు చేస్తారని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్): అధ్యక్షా, ప్రభుత్వం కొన్ని గ్రామాలను తీసుకోకముందే, ప్రభుత్వం తీసేసుకుంటుందనే ఉద్దేశంతో చాల మంది వారివారి పేర ప్రయివేటుగా పట్టాలు వ్రాయించుకోవడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన తరువాత వారు పట్టాలు వ్రాయించుకోవడం జరిగింది. కాబట్టి అ పట్టాలు చెల్లవని రైతులు ప్రభుత్వానికి తెలియజేశారు. కాని, పట్టాలు వ్రాయించుకున్న వారు వచ్చి, రైతులను వారి పశువులను మేపుకోనీయకుండా ఆటంక పరచారు. రైతులు, ఇక గత్యంతరంలేక కోర్టులకు కూడ వెళ్ళినారు. 4, 5 సంవత్సరాల తరువాత, వారు ఇల్లీగల్‌గా పట్టాలు వ్రాయించుకున్నారు, అని కోర్టునుండి తీర్పులు వచ్చినా కూడ ప్రభుత్వం ఇంతవరకు చర్య తీసుకోలేదు. మా జిల్లాలో ఎస్టేటుగా ప్రకటించిన గ్రామాలనేకము ఉన్నాయి. ఈ చట్టం వచ్చినతరువాతనైనా ప్రభుత్వం శ్రద్ధతీసుకొని పనిచేయకపోతే ఏవిధంగా కూడ ఉపయోగం ఉండదు. *ప్రభుత్వం వారు ఇప్పుడు అట్టి హక్కు కావాలి అంటున్నారు. కాని, అన్యాయంగా పట్టాలు వ్రాయించుకున్నారు అని కోర్టులు తీర్పులు ఇచ్చిన వాటివిషయంలో కూడ వాటిని ప్రొటెక్ట్ చేయడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఫారెస్టుల అభివృద్ధి చేయడంలో కూడ అనేక లోపాలున్నాయి. ఈ విషయం ప్రభుత్వదృష్టికి ఎన్నో మార్పులు తేవడం జరిగింది. గ్రామాల ప్రక్కనే, లైనులు కొట్టి, గ్రామస్థులు పశువులకు మేపుకోడానికి వీలులేకుండా చేశారు. జమీందారీలున్నప్పటినుంచీ, అనాదిగా, రైతులు ఆ ప్రాంతాలలో పశువులను మేపుకుంటూ వచ్చారు. రైత్వారీ గ్రామాలలో కూడ పశువులను మేపుకోడానికి కొన్ని బీళ్ళు ఉన్నాయి. ప్రభుత్వం కొత్తగా ఎస్టేటులను తీసుకుంటే, ఇదివరకు పాటించే ఆచారాన్ని పాటించడం లేదు. కనీసం, గ్రామస్థుల సౌకర్యాలకోసం కొంతభాగాన్ని మినహాయించాలనే విషయమును కూడ అమలు చేయడం లేదు. ఇందువల్ల, రైతులు అవస్థలు పడుతున్నారు. ఇక పుల్లరి విషయంలో ఫారెస్టు డిపార్టుమెంటు వారి ఇష్టంవచ్చినట్లుగా చేస్తున్నారు. ఒక విధానమంటూ లేకుండ, ఇష్టం వచ్చినవారికి పుల్లరి ఇవ్వడం; 100 ఎకరాలున్న చోట 1000 పశువులకు ఇవ్వడం; 1000 ఎకరాలున్న చోట 100 పశువులకు కూడ

ఇవ్వకపోవడం జరుగుతోంది. ఈ విషయాలన్నీ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలుపుతున్నా కూడ రైతులు పశువులను మేపుకోడానికి ఇబ్బందిగానే ఉంటున్నది. లంచాలిస్తే తప్ప మేకలను కూడ మేపుకోడానికి వీలులేకుండా ఉన్నది. మేకలను మేప కూడదని రూల్సులో ఉన్నది. అది కేవలం ఫారెస్టు డిపార్టుమెంటు వారు లంచాలు తీసుకోడానికి మాత్రం ఉపయోగపడుతున్నది తప్ప మేకలు రాకుండా చేయడానికి ఉపయోగ పడటం లేదు. రైతులకు కావలసిన కట్టె, ఆకు తీసుకోడానికి అనేకమైన ఇబ్బందులున్నాయి ఈ నాడు అడవి ప్రాంతాలలోని ప్రజలకు ఫారెస్టు డిపార్టుమెంటు అంటేవున్న యేవగింపు మరెక్కడా ఉన్నట్లు కనబడదు. అసలు సరైన రూల్సు లేవు. ఉన్న రూల్సు సరిగా అమలు జరగడం లేదని తెలిసిన తరువాత కూడ తగుచర్యలు తీసుకోవడం లేదు. చుట్టూ మాగాణి ప్రాంతముండి మధ్యన సాగుకు లాయకీ అయిన 50,100 ఎకరాల భూమి ఉండి కనీసం ఒక టన్ను ధాన్యం పండించడానికి వీలున్నాసరే దానిని మాత్రం forest అంటారు. అక్కడ ఏవో మహావృక్షాలు పెరుగుతాయంటారు. అది డెల్టా ప్రాంతం. ఎంతోకాలం నుండి రైతులు ఆ భూమిని సాగుచేసుకొంటూ అనేక అర్జీలు పెట్టుకున్నా కూడ ప్రభుత్వం వారు వినక, రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఆ భూమిని సాగుకు ఇవ్వడం లేదు. వర్షాలు కురవడంకోసం అడవులు పెంచాలంటూ, ప్రస్తుతం ఆహారోత్పత్తికి అనుకూలమయిన ప్రాంతాలను కూడ గమనించడం లేదు. కేవలం యీ బిల్లు pass చేసినంత మాత్రాన అడవి ప్రాంతాలలోని పరిస్థితి ఏ మాత్రం బాగు పడదు ఫారెస్టులు పెంచడానికి అనుకూలంగా లేని ప్రాంతాలను రైతులకిస్తున్నారా; లేదా; వారికి సహాయం చేస్తున్నారా, లేదా అనేది పరిశీలించాలి. ఫారెస్టు డిపార్టుమెంటు మీద రైతులకు బొత్తిగా నమ్మకము లేదు. లంచాలు ఇస్తేనే గాని పనులు జరగడంలేదని ప్రతివారు చెప్పుతుంటున్నారు. ఇది ప్రభుత్వానికి కూడ తెలియని విషయంకాదు. P. W. D. వారు లంచాలు తింటారని ఇదివరకు అనుకొనేవారు. "P.W.D. is the enemy number one" అని శ్రీ రాజగోపాలాచారి గారన్నారు. కాని, యీనాడు అడవి ప్రాంతాలలో ఫారెస్టు డిపార్టుమెంటే No. 1 enemy అని అబాలగోపాలం అనుకొంటున్నారు. ప్రభుత్వానికి కూడ తెలుసు కాని, ఎటువంటి చర్యకూడ తీసుకోవడం లేదు. ఎన్ని రిప్రిజెంటేషనులిచ్చినా కాని మార్పు రావడం లేదు. ప్రభుత్వంవారు 100 ఎకరాలను disafforest చేసి రైతులకు ఇవ్వాలని చెప్పినా కూడ ఫారెస్టు డిపార్టుమెంటు వారు disafforest చేయడానికి పూనుకోవడం లేదు. ప్రభుత్వం వారు కొన్ని రూల్సును మార్చవలసియున్నది. ఈ విషయాలనన్నిటినీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, దీని నమలు చేయాలని కోరుతున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా. ఆలస్యంగానైనా ఈ బిల్లు తెచ్చినందుకు ప్రభుత్వము నభినందించవలసినదే. బిల్లు తెచ్చారు. కాని ఉన్న inefficiencyని objects and reasonsలో clearగా ఒప్పుకున్నారు "It has been brought to the notice of the Government that there have been cases of irregular grant of ryoti pattas of forest areas in estates prior to the notified date and that the persons to whom such pattas were granted have been denuding the forests on a large scale."

ప్రభుత్వం పట్టా ఇవ్వకుండా క్రింది ఆఫీసరులు వారికి తోచినట్లు చేయడానికి వీలు లేదు. ప్రభుత్వానికి తెలిసి, క్రింది ఆఫీసరులు యీ పని చేశారు. అయితే క్రింది ఆఫీసరులు చేసినవి చెల్లుతాయా అనేది నా ప్రశ్న. పట్టాలు ఇచ్చేశారు కనుక మేము యీ బిల్లు తెస్తున్నాము అంటున్నారు. ఎవరో వచ్చి, అధికారం లేకుండా, కలక్టరునని చెప్పి ఒక ఆర్డరు ఇస్తే ఎట్లా చెల్లుతుంది? ఇక అక్కడ కలక్టరుగా ఉద్యోగం చేస్తారా? చేయరు. కాని, "ప్రభుత్వానికి యోగ్యత లేనందువల్ల ఆర్డరులు అమలు జరిగిపోయాయి. వారు వచ్చి పరిపాలించారు. ఇప్పుడు మేము నిస్సహాయస్థితిలో ఉన్నాము; కనుక అసెంబ్లీ వచ్చి సహాయం చేసి, వారిని బయటకు వెళ్ళగొట్టడానికి శాసన పూర్వకంగా అధికారాలివ్వాలి" అనడం వల్ల ప్రభుత్వం యొక్క administrative inefficiency, Rulesను violate చేయడం, irregularగా జరిగిన దానిని regularగానే జరిగినట్లు చేయడానికి ప్రయత్నించడం మనకు కంటికి అగుపడుతున్నది.

కార్వేటినగర్ ఎస్టేటు నుంచి పుంగనూరు ఎస్టేటు నుంచి మద్రాసులో బొగ్గు లేకుండా తన్నుకునే రోజులలో తెల్లవారే సరికి లారీలకు లారీలు మంచి చెట్లను నరికి బొగ్గుకోసం తీసుకుపోతే మాట్లాడకుండా ఊరుకున్నారు. ఊరుకోవడమే కాకుండా ప్రయత్నాలు చేస్తామని అన్నారు. క్రింది ఉద్యోగులను వారు జాగ్రత్త పరుచుకుని ఒక కాగితం సంపాదించుకున్నారు. అతడు ఇప్పుడు ఉద్యోగంలో లేడు; ఎక్కడికో వెళ్ళిపోయాడు. దస్తూరు లేదు. ఏదీ లేకుండా చేసారు. మాకు అనుమానం ఏమిటంటే—ప్రభుత్వానికి enabling powers ఇచ్చినా అడవులను రక్షిస్తారా, లేదా అని. అటువంటి హామీ ఎక్కడ వుందో తెలియకుండా ఉంది. అదే పెద్ద doubtగా వుంది. Proviso విషయం వచ్చినపుడు దాని ప్రయోజనం ఏమిటో చెబుతాను. ప్రభుత్వం గట్టిగా అమలు జరుపుతుందా అనే సంగతి తెలియాలి. ఆంధ్ర రాష్ట్రంలో ఫారెస్టు ఏరియా మొత్తం చాలా తక్కువగా ఉంది. 33.3% ఫారెస్టు ఏరియా వుండాలని కేంద్ర ప్రభుత్వం ఫారెస్టు పాలసీ. మనకు 25%, 22%

మాత్రమే అడవు ఉన్నాయి. మన అడవులలో చెట్లు మొలవవు. అడవుల విషయంలో క్రొత్త పాలసీ తీసుకునేటట్లు మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వం డిక్లేరు చేసిన అడవులు నిజంగా అడవులేనా, లేక bushes మాత్రమేనా, లేక declared forests మాత్రమేనా ? ఈ విషయం ఆలోచించడానికి ఒక కమిటీని వేస్తున్నామనో వేసామనో మంత్రిగారు చెప్పారు. అది బాగానే ఉంది. Regeneration కావలసిన పెద్ద చెట్లను fuel క్రింద కొట్టివేస్తుంటే, తగల బెడుతుంటే చూసి ఊరుకోవడం తప్పుగా ఉంది. ఈ విషయమై ఇప్పుడైనా శ్రద్ధ తీసుకుంటామని అన్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. డిపార్టుమెంటు తీవ్రమైన చర్యతీసుకోకపోతే regneration దెబ్బతింటుంది కమిటీ వచ్చి విచారణ చేస్తే లెక్కలోనికి వచ్చే ఫారెస్టు ఏరియా ఏ 15% కంటె ఎక్కువ ఉండదనే భయంఉంది. 15% ఉన్నా, regeneration కావడానికి వీలుగా చెట్లను పెంచడం, ఉన్న చెట్లను రక్షించడం అవసరమై ఉంది. ప్రభుత్వం ఖచ్చితమైన పాలసీ తీసుకుని అమలు చేయాలని కోరుతున్నాను

*Mr. Speaker :* The question is:

"That the Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959, be read a first time."

The motion was adopted.

*Sri K. V. Ranga Reddy :* Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959, be read a Second time."

(Pause)

*Mr. Speaker :* The question is:

"That the Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959, be read a second time."

The motion was adopted.

## Clause 2

*Sri Vavilala Gopalakrishnayya :* Sir, I beg to move :

"Delete the proviso in clause 2."

*Mr Speaker* . Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, క్లాజు 2కు ఉన్న ప్రొవైజో తీసి వేయాలని నా సవరణ ఒరిజినల్ యాక్టులో షార్టు టైటిల్ రూపంగా ఇలా వుంది :

"This act may be called the Andhra Preservation of Private Forests Act 1954 It applies to the forests situated in estates as defined in the Madras Estates Land Act, 1908."

దీనికి ఈ క్రింది విధంగా add చేయాలని బిల్లులో అంటున్నాము: "Whether or not such estates are or have been notified and taken over by the State Government under the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 (Madras Act XXVI of 1948)." ఇంతవరకు ఉండాలనే విషయమై అభిప్రాయం లేదు. బాగానే ఉంది. దీని క్రింద ప్రొవైజో ఒకటి పెట్టారు: "Provided that the provisions of this clause shall cease to apply to any forest in an estate which has been so notified and taken over by the State Government, as soon as a final decision is given in respect of the land covered by such forest under section 11 or 15 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948." సెక్షన్ 11,15లలో ఇదివరకే ఎవరెవరికివ్వాలో ఒక నిర్ణయంచేసి ఇవ్వవచ్చునని ఉంది. ఆ ప్రకారం ఇచ్చారు. వాటిని మనం ఇప్పుడు ముట్టుకోవడం లేదు అంతవరకు ఇదివరకే అమలు జరిగిపోయింది Finalise కాకుండా సస్పెన్సులో వున్నసందర్భాలలో, తప్పించుకుపోతున్నారనే ఉద్దేశంతో అప్లై చేయాలని 'Whether or not such estates are or have been notified and taken over by the State Government......' అనిఅన్నాము. వీటికి మనం ఇస్తున్నప్పటికి, డిక్లేరు అయిపోతే యాక్టు ప్రకారం జరుగుతుంది, చేయగలిగిందేమీ లేదు. 100 ఎకరాల పైనవుంటే ప్రైవేట్ ఫారెస్టు క్రింద వస్తుంది; ప్రైవేట్ ఫారెస్టు యాక్టు క్రింద

ప్రభుత్వానికి కంట్రోలు వుంటుంది. ఈ ప్రొవైజో superfluous అవుతుంది. దానిని తీసివేయాలని నా సవరణ.

మిస్టర్ స్పీకర్ ఇన్నాళ్లు అవసరం లేనిది ఇప్పుడెందుకు అవసరం వచ్చింది అంటారు అంతేనా ?

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : అధ్యక్షా, ఎస్టేటు ఏరియాలలో ఏ వాలు గెకరాలకో కొద్ది కొద్దిగా పట్టాలు ఇచ్చి వుంటారు వాటిని కూడా ఇపుడు cover up చేస్తున్నాము. మనం దానికి రైత్వారీ పట్టా ఇచ్చిన తరువాత సెటిల్మెంటు అయిపోయిన తరువాత 100 ఎకరాలకంటె తక్కువ ఉన్నా genuine pattaholders అవుతారు. ప్రయివేట్ ఫారెస్టు యాక్టు 100 ఎకరాలకంటె పైన వుంటేనే అనువర్తిస్తుంది కాని లేకపోతే అనువర్తించదు. అందుచేత ఈ ప్రొవైజో అవసరమనే నేను అనుకుంటున్నాను

మిస్టర్ స్పీకర్ : ఇదివరకు లేనిది ఇప్పుడేమి అవసరమని వారనేది.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : ఎస్టేట్ల మధ్యలో 10 ఎకరాలో 15 ఎకరాలో contiguous area ఫారెస్టు వుంటే దానికి పట్టా ఇచ్చి వున్నారు. అది genuine patta అవుతుందో కాదో ఎవరికీ తెలియదు. సెటిల్మెంటు అయిన తరువాత కాని genuine patta అవుతుందో కాదో తెలియదు. genuinu patta కాదు అనుకోండి, అలాంటపుడు వారికి చెందదు, వారికి చెందకపోయినా అక్కడ కూడా చెట్లు కొట్టేస్తున్నారు. అటువంటిది 100 ఎకరాలకు పైగా ఉండకపోవచ్చును. 100 ఎకరాలకు లోపలనే ఉంటుంది; సెటిల్మెంటు అయిన తరువాత పట్టా ఖాయం అయితే ప్రయివేట్ ఫారెస్టు యాక్టు నుంచి తప్పిపోతుంది. ఖాయం కాకపోతే ఫారెస్టులో కలిసిపోతుంది 100 ఎకరాలకు పైన వుంటేనే ప్రయివేటు ఫారెస్టు అనేది అనువర్తిస్తుంది, అందుచేత ఈ ప్రొవైజో వుంటే మంచిదని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి అధ్యక్షా, ఈ ప్రొవైజో ఉండవలసిన అవసరం ఉన్నది. ఎస్టేట్లలో పట్టా ఇవ్వదగిన భూములకుగాని ఇవ్వదగని భూములకుగాని రిజర్వ్ ఫారెస్టులలో వున్న వాటికి కూడా పట్టాలు ఇచ్చివేసారు. ఎస్టేట్లు రద్దు అయిపోయినా కాబట్టి సాధ్యమైనంత వరకు లాభం పొందాలనే ఉద్దేశంతో పట్టాలు ఇచ్చారు. అవిధంగా పట్టాలు తీసుకొని చెట్లునరికివేస్తున్నారు. ఆ విధంగా జరుగకుండా చూడడానికే ఈ బిల్లును తెచ్చారు. ప్రొవైజోలో ఏమి చెప్పారంటే పట్టాలు సరియైనవో లేదో, ఆ భూమి మీద ఎవరికి హక్కు వున్నదో నిర్ణయం జరిగే

వరకే ఉంటుంది కాని తరువాత ఉండదని అన్నారు. పట్టా సక్రిమమైనదని తీర్మానం కావచ్చు; పట్టాకు ఇచ్చే యోగ్యమైన భూమి కాదని కూడా తీర్మానం కావచ్చు. తీర్మానం అయిన తరువాత పట్టా సక్రిమమైనది అయి 100 ఎకరాలకంటె తక్కువవున్నట్లయితే దాని మీద ప్రభుత్వానికి ఇపుడు వుండే చట్టం ప్రకారం ఏమీ హక్కు వుండదు అటువంటప్పుడు 100 ఎకరాలకంటెపైన వుంటేనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని చెట్లు కొట్టకుండా చేసే అవకాశం ఉంది. హక్కులు పరిష్కారమైన తరువాత హక్కులు భుక్తం చేసుకునే అవకాశం ఇవ్వవలసి వుంటుంది. కనుక ఈ ప్రొవైజో అవసరమే. ప్రయివేటు ఫారెస్టు 4 ఎకరాలున్నా 10 ఎకరాలున్నా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవడం సరియైన పద్ధతి కాదు. ప్రయివేట్ ఫారెస్టులలో పశువులను మేపుకొనడానికి రైతులకు అనుభవం హక్కు వున్నప్పటికి అనుభవింపనీయడం లేదని లంచాలు తీసుకుంటున్నారని చాలా మంది సభ్యులు ఇప్పుడే ఆక్షేపణ చేసారు. వంద ఎకరాలకు లోబడిన ప్రయివేట్ ఫారెస్టుల విషయమై జోక్యం కలిగించుకోకుండా ప్రొవైజో అవసరం, లేకుంటే ప్రజలకు నష్టం కలుగుతుంది ఈ ప్రొవైజో లేకుంటే ఇపుడున్న యాక్టు ప్రకారం ప్రభుత్వం ఏవిధమైన జోక్యంకలిగించుకోనవసరంలేని ప్రయివేటు ఫారెస్టుల విషయంలో కూడా జోక్యం కలిగించుకో వలసివస్తుంది కనుక ఈ ప్రొవైజో అవసరం అని ఈ సవరణను త్రోసివేయవలసిందని కోరుతున్నాను.

*Mr. Speaker:* The question is:

"Delete the proviso in clause 2."

The amendment was negatived.

*Mr. Speaker:* The question is:

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 1.

*Sri K. V. Ranga Reddy:* Sir, I beg to move:

"In clause 1, for the figures '1959' substitute the figure '1960'."

*Mr. Speaker :* Amendment moved

(Pause)

*Mr. Speaker :* The question is :

"In clause 1, for the figures '1959' substitute the figures '1960'."

The amendment was adopted.

*Mr Speaker :* The question is:

"That clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

Preamble

*Sri K. V. Ranga Reddy :* Sir, I beg to move :

"In the Preamble for the words 'Tenth year' substitute the words 'Eleventh Year'."

*Mr. Speaker :* Amendment moved

(Pause)

*Mr. Speaker :* The question is :

"In the Preamble for the words 'Tenth Year' substitute the words 'Eleventh Year'."

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

"That the Preamble, as amended, do stand part of the Bill",

The motion was adopted.

The Preamble, as amended, was added to the Bill.

*Sri K. V Ranga Reddy :* Sir, I beg to move:

"That the Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959 be read a third time and passed."

*Mr. Speaker :* Motion moved. (Pause)

*Mr Speaker :* The question is:

"That the Andhra Preservation of Private Forests (Andhra Pradesh Amendment) Bill, 1959 be read a third time and passed"

The motion was adopted.

(*Sri P. V. Narasimha Rao In the Chair*).

*The Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1959*

*Sri K. V Ranga Reddy :* Mr. Speaker, Sir, I move:

"That the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1959, be read a first time."

*Temporary Chairman :-* Motion moved

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఇప్పుడు అగ్రికల్చరల్ భూమి ఏదైతే ఉందో అది non-agricultural purposes కొరకు వాడబడుతున్నది. ప్రత్యేకంగా ఇండ్లకొరకు, కార్ఖానాల కొరకు వాడబడుతున్నది. దానికి ప్రత్యేకమైన శిస్తు నియమించవలెననే నియమములు తెలంగాణాలోను, ఆంధ్రలోను ఉన్నవి కాని తెలంగాణాలో వేరేవిధముగా ఉన్నది. ఆంధ్రలో వేరేవిధముగా ఉన్నది. అంతేకాకుండా చాలా ఎక్కువగా ఉంది. ఆంధ్రలో ఎకరమునకు 8 రూపాయలు మొదలుకొని 200 రూపాయలవరకు పన్ను విధించవచ్చుననుకుంటాను. తెలంగాణాలో ఆరు రూపాయలు మొదలుకొని 15 రూపాయలవరకే ఉన్నది. ఈ విధముగా కాక రెండు ప్రాంతములలో ఒకేవిధమైన నియమములు ఉండడం ఒకేవిధమైన శిస్తు నియమించడం కొరకు, యీ రెండు ఉద్దేశములను అనుసరించి అది ఏ purpose కొరకు వాడబడుతున్నదో, అది ఏ స్థలంలో వాడబడుతున్నదో ఆ స్థలములోని జనాభాను దృష్టిలో ఉంచుకుని నిర్ణయించవలెనని ప్రభుత్వము అభిప్రాయపడి యీ బిల్లును ప్రవేశపెట్టింది. రెండు స్థలములలో సాధ్యమైనంతవరకు ఒకేవిధముగా ఉండవలెన

నే principle మీద యీ బిల్లు తేబడినది కనుక అందరూ ఏకగ్రీవముగా అంగీకరించ తగినది ఈ బిల్లులో ఇదివరకు లేని క్రొత్త పన్నులు విధించుటలేదు అంతా uniform గా ఉండుటకొరకు యీ బిల్లు తేబడినది. చాలా తక్కువగా ఉన్నచోట కొంచెము హెచ్చించి, హెచ్చుగా వున్నచోట కొంచెము తగ్గించాలని దీని ఉద్దేశము. అయినప్పటికీ మొత్తంమీద అనేకచోట్ల యీ అసెస్మెంటు తీసుకోనందున ప్రభుత్వానికి చాలా నష్టం అవుతున్నది. Uniform procedure అమలు పరచినట్లయితే ప్రభుత్వము ఆదాయముకూడా పెరుగుతుంది. కనుక యీ బిల్లు చాలా ముఖ్యమైనది. దీనిని ఏకగ్రీవంగా అంగీకరించవలెనని కోరుతున్నాను. Taxes వేసే విషయము కనుక ఆలోచించి సెలెక్టుకమిటీకి పంపించాలని కోరుతున్నాను.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, ఈబిల్లును మంత్రిగారు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములలో గల శిస్తులను regularise చేయడంకోసం uniformity అనే principle మీద తీసుకువచ్చామని శలవిచ్చారు. కాని అది వాస్తవమైన విషయము కాదని మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే, ఆంధ్రప్రాంతంకు సంబంధించినంతవరకు executive order ద్వారా ఏ భూములకు శిస్తు వేస్తున్నారో కాని మాకు తెలిసినంతవరకు యీ బిల్లుప్రకారం ప్రతి గ్రామంలో ఉండే భూమి మీద శిస్తువేసే పద్ధతి ఎక్కడాలేదు. తెలంగాణాలో Revenue Laws ద్వారా కొంతవరకు చేయవచ్చు. అదికూడా భూమినిబట్టి పరిస్థితినిబట్టి విధించే పద్ధతిలో ఉన్నది. కాని మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుద్వారా తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిద్వారా ప్రభుత్వానికి చాలా అధికంగా land revenue వస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ బిల్లు పెట్టిన పద్ధతి చూస్తే Clause 3 ప్రకారం వ్యవసాయ శిస్తు ఉన్నప్పటికీకూడా ఆ భూమిని ఏదైనా purpose కోసం వినియోగిస్తే రెండవ వైపున శిస్తు వేయాలని ఉన్నట్టుగా తోస్తున్నది. అది clear గా లేదు ఏదయినా భూమిమీద land revenue చెల్లించుకుంటూనే, దానిని పారిశ్రామికంగా గాని వ్యాపార ప్రయోజనానికిగాని ఇంకా ఇతర విషయాలకుగాని (ఇతర విషయాలు నిర్వచించబడలేదు) వినియోగిస్తే తప్పకుండా అదనపుపన్ను పడుతుంది. చిన్న గ్రామంలోగాని పెద్ద పట్టణంలోగాని అదనముగా land revenue తోపాటు యీ శిస్తు వేసేవిధానం వస్తుంది. ఇది చాలా నష్టకరమైనదని మనవిచేస్తున్నాను. Clause (3) లో ఈ విధముగా ఉంది. "In the case of every land used for non-agricultural purposes in a local area with the population specified in column (1) of the Schedule, there shall be levied by the Government for each Fasli year,

from the person liable to pay land revenue on such land, an assessment at the rate specified against it in column (2), if the said land is used for commercial or industrial puroses and at the rate specified against it in column (3) if it is used for other purposes, and it shall be in addition to the land revenue payable on such land." అంటే ఏమిటి ? ఆ భూమి మీద యిదివరకు land revenue చెల్లించే ఆసామీ ఆ భూమిని పారిశ్రామిక విషయాలకు వ్యాపార ప్రయోజనాలకుగాని 'other purposes' కు గాని-భూమిని ఊరకే ఉంచినా other purposes క్రిందకు వస్తుంది—ఉపయోగిస్తే యీ బిల్లు ప్రకారం పన్ను పడుతుంది. పట్టణాలలో గ్రామాలలో land revenue తో పాటు యీ బిల్లుయొక్క షెడ్యూలులో చెప్పినప్రకారం రెండోసారి పన్ను విధిస్తామని చెప్పడం చాలా తీవ్రమైన విషయం అది సమంజసమైనది కాదని మనవి చేస్తున్నాను. షెడ్యూలులో purpose ను define చేస్తూ, 'industrial or other purposes' అన్నారు. ఏదైనా ప్రత్యేకమైన కారణంవల్ల ఆ భూమి మూలముగా ప్రత్యేకమైన లాభం ఆ ఆసామీకి వస్తున్నప్పుడు పన్ను వేయడం ఒక రకంగా అర్థం చేసుకోడానికి వీలున్నది. 'ఇతర విషయాలు' అన్నప్పుడు ఏదైనా కావచ్చు దాని ఫలితంగా భూమి శిస్తుతోపాటు రెండవపైపున శిస్తు వేయడానికి అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. ఇది ఏమాత్రము సమంజసమైనదికాదు. Rate కూడా చాలా హెచ్చు మొత్తంగా కనబడుతున్నది. 50 వేలకు మించిన జనాభాగల పెద్ద పట్టణాలలో ఒక్కొక్క సెంటుకి 50 నయాపైసలు చొప్పున అదనపుపన్ను వేయబడును. అదేరకంగా 50—25 వేల మధ్య జనాభా కలిగిన చోట్లలో సెంటుకి 40 నయాపైసలు; 10 వేలు—25 వేల మధ్య జనాభాఉన్న చోట్లలో సెంటుకి 30 నయాపైసలు; 10 వేలు 5 వేలు మధ్య జనాభా ఉండే గ్రామాలలో సెంటుకి 20 నయాపైసలు; ఆఖరుకి 5 వేల జనాభా లోపుగా ఉండే ప్రతి గ్రామములోను సెంటుకి 10 నయాపైసలు విధించే పరిస్థితి దీనివల్ల ఏర్పడింది. సాధారణముగా గ్రామాలలో స్థలము జాస్తిగా దొరుకుతుంది కాబట్టి ఇండ్ల విస్తీర్ణము జాస్తిగా వుంటుంది. పశువులు కట్టుకోడానికి కొట్టములుంటాయి. పశువుల మేత వేసుకొనడానికి దొడ్లుంటాయి. కొంత విడిగా స్థలముకూడ వుంటుంది. వీటన్నింటిని other purposes క్రింద define చేసి శిస్తువేయడము ప్రారంభించినట్లయితే అతను చెల్లించే land revenue గాక ప్రతి రైతు సెంటుకు 10 నయాపైసల చొప్పున చెల్లించే పరిస్థితి ఏర్పడుతుందన్నమాట. పెద్దరకము, మధ్యరకము పట్టణాలలో మునిసిపాలిటీలవారు ఇండ్లమీద పన్ను జాస్తిగా వేస్తున్నారు. దానికి తోడుగా 10, 15 సెంట్లు స్థలము వున్నట్లయితే వది అర్థలు 5 రూపాయలు

చెల్లించుకోవలసి వస్తుందన్నమాట. అందుచేత ఈ బిల్లును ఈ పద్ధతిలో తీసుకొని రావడం ఏమాత్రం సమంజసము కాదు. పెద్దపెద్ద పట్టణాలలో విస్తీర్ణమైన స్థలాలు industrial purposes కోసము, వ్యాపార సంస్థలు పెట్టుకొనడము కోసము ప్రత్యేకముగా నిర్దేశింపబడి చేస్తున్నప్పుడు అటువంటి వాటిమీద కొద్దిగా వేయడానికి ప్రయత్నిస్తే సమంజసముగా వుంటుందేమో కాని regularisation పేరుతో మొత్తము రాష్ట్రములోని అన్ని గ్రామాలలోను ఇంటిపన్ను, land-revenue లకు తోడుగా వేయడము సమంజసముకాదు. నూటికి 80 పాళ్ళు పంచాయితీలు ఈ సంవత్సరముకాని నిరుడుగాని ఏర్పాటు చేయబడినవే వారికి ఇంటిపన్నులు మొదలైనవి చెల్లించుకొనడం అలవాటులో లేకుండావుంటే ఈ పన్నులుకూడ వేసి బాధ పెట్టడము సమంజసముకాదు. ఇండ్లపన్నులు వసూలు చేయడానికే నానాబాధలు పడుతున్నారు 2 సంవత్సరముల పన్నుకు demand notice serve చేసి ఇంతవరకు వసూలు చేయకుండా వున్నపరిస్థితి మన పంచాయితీ డిపార్టుమెంటు వారందరికి తెలిసిన విషయమే. ఆ ఇండ్లపన్నే అలవాటుకాని సందర్భములో రెండవ వైపున ఇలాంటి పన్నులు non-agricultural lands మీద వేయడము ప్రారంభిస్తే పంచాయితీ బోర్డులమీద తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత కలిగేదానికి అవకాశమిస్తుంది. ఇప్పటికే పన్నులు భారముగావున్న పేదప్రజలమీద ఇంకా పన్నులభారము పెరగడానికే ఈ బిల్లు ఉపకరిస్తుంది తెలంగాణాలో land revenue laws ప్రకారము విధించే పరిస్థితి వుంటే వుండవచ్చును. మన అసెంబ్లీలో ఒక చెడు సంప్రదాయాన్ని మన ప్రభుత్వము ప్రవేశపెట్టింది. తెలంగాణాలో శిస్తు తక్కువగా వున్నట్లయితే ఆంధ్రప్రాంతములో ఎక్కువగా వున్నవాటిని ఇక్కడకు extend చేసేది. అక్కడ తక్కువగా వున్నట్లయితే ఇక్కడ వాటిని అక్కడకు extend చేసేది. ఒక చెడు సంప్రదాయముగా వస్తోందని ప్రతి బిల్లు సమయములోను ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాము. Sales tax తీసుకోండి. Entertainment tax తీసుకోండి. Betterment tax తీసుకోండి. ఒక ప్రాంతములో తక్కువగావుంటే ఇంకొక ప్రాంతములో ఎక్కువగావున్న అంశాలను తీసుకొని ఈ తక్కువగావున్న ప్రాంతానికి చేర్చడం ఆ అంశాలన్నింటిని కలిపి ఒక act గా తయారుచేసి ఇది ఒక సమన్వయ చట్టమని చెప్పడం జరుగుతోంది. దీని మూలముగా ప్రజలలో అసంతృప్తి వచ్చేపరిస్థితి వుందని మనవిచేస్తున్నాను. తెలంగాణా చట్టములోవున్న దానిని తగ్గించేదానికి ప్రయత్నము చేయాలి మునిసిపాలిటీ ప్రాంతాలలోని చిన్నచిన్న స్థలములు కలిగినవారిని మినహాయించి 50 వేల జనాభా పైబడిన ప్రాంతాలలోని స్థలాలమీద పన్నువేసిన సమంజసముగా వుంటుందని మనవిచేయుచున్నాను. 2, 3 ఎకరాల స్థలముండి ఏదయినా

industrial purposes కోసము వినియోగించి, చాల ఆదాయము వస్తూ వున్నట్లయితే వాటిమీద ప్రత్యేకముగా వేయాలి Generalise చేసి పన్ను వేయడము సమంజసముకాదు. పన్నులు వసూలుచేయడానికి తికమకపడే అధ్యక్షునికి మానసబుతోడు అవుతారని మనవిచేస్తూ దీనిని సెలక్టు కమిటీలో జాగ్రత్తగ ఆలోచించాలని, ఆలోచించి తగు మార్పులు చేయాలని, పన్నులు పెంచడమనే ధోరణిని మార్చుకోవాలని మీద్వారా మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లి) :- అధ్యక్షా, ప్రభుత్వము ఏకొత్త బిల్లుతెచ్చినా పన్ను హెచ్చుచేయడానికే తెస్తున్నది. ముఖ్య సవరణ తెచ్చినపుడు కూడ ఏదో ఒక పన్నుతో ముందుకు వస్తోంది. ఈ విధముగా రైతులమీద అదేపనిగా పన్నులు వేయడానికి మన రెవెన్యూ మంత్రిగారుకూడా పూనుకొనడము విచారకరము. ఇందులో చాల anamolies వున్నవి ఇది double taxation క్రిందకు వస్తుందా రాదా అనేది చూసుకోవాలి. దీనిని అమలుపరచినట్లయితే ఇండ్ల పన్నుతోపాటు, స్థలాలమీదకూడ పన్ను పడుతుంది. ఇప్పుడు ఒక ఆశ్చర్యము కలుగుతోంది. కాంగ్రెసు పార్టీలో వున్నవారికికూడ ఇది బాగా అర్థమై వుండాలి. గ్రామాలలో వ్యవసాయానికి కాకుండా యితరత్రా ఉపయోగపడే స్థలమేదైనా వున్నదేమో ఎవరైనా చెప్పవలసి వుంటుంది. గ్రామాలలో ఏదైనా స్థలముంటే వ్యవసాయానికే ఉపయోగ పడుతోంది. ఎక్కడో ఒక్కటి, రెండు కేసులు తీసుకొని మంత్రిగారు ఉదాహరణ లివ్వవచ్చు. రైతు ఇల్లు కట్టుకొంటే పశువులకు కొట్టముండాలి. అవి రెండు inseparable గా వుంటాయి. ఆ ఇంటితోపాటు ఆ కొట్టముమీదకూడ పన్ను పడుతోంది. అతను గడ్డి, గాదము, వేసుకొనేదానికి ప్రత్యేకముగా ఏదయినా వున్నట్లయితే దానిమీద పడుతుంది. అది కాదని అనవచ్చు. 'Non-agricultural land' means land used for any purpose other than agriculture or intended or reserved for such use' అనే దానిలో 'agricultural land' అంటే ఏమిటి ? 'Agricultural land' కానిది 'non-agricultural land' అన్నారు. 'Agricultural land' అంటే ఏమిటో సందేహముగా విడిచిపెట్టినట్లయితే implement చేయడములో చాల బాధలు వస్తాయి. ఎంత కట్టుదిట్టమైన procedure lay out చేసినా, ఎన్ని rules frame చేసినా దానిని అమలు పరచడములో ఎన్నో తగాదాలు వచ్చి ప్రతి rule ను ప్రతిరోజూ amend చేసుకొంటూ వుండవలసి వస్తోంది. అందుచేత agricultural land అంటే ఏమిటో మంత్రిగారు తెలవిస్తే సందేహాలు తీరడానికి అవకాశ ముంటుంది. రెండవ విషయము : ఇండ్లమీద పన్నులు

వేయాలి అన్నారు ఇదివరకే ఇండ్లమీద పన్ను వేస్తున్నారు. మద్రాసు విలేజి పంచాయితీ యాక్టు ప్రకారమే ఆంధ్రప్రాంతములో అమలు జరుగుతూ వుంది. ఇందులో 'every panchayat shall levy in the village a house tax' అన్నారు ఇంకా కొన్ని tax లు వున్నవి అనుకోండి దీనిలోనే "A land cess at the rate of 3 pies in the rupee on the annual rental value of all occupied lands which are not occupied by, or adjacent and appurtenant to buildings; A tax on agricultural land for a purpose." అని ఇచ్చి వున్నారు. Agricultural land అయినాకూడ ఒక specific purpose కొరకు వినియోగించినట్లయితె దానిమీద పన్ను వేయవచ్చునని ఇదివరకటి పంచాయితీ చట్టములోనే వుంది. ఇప్పుడు దీనిని మార్పుచేస్తూ ఒక comprehensive Bill ను తీసుకొని వస్తున్నారు. పంచాయితీలచే వసూలు చేయబడు పన్నులనే దానిలో (a) ఇంటి పన్ను అని చెప్పారు. ఇకమీదట మనము తెస్తున్న పంచాయితీ బిల్లులోకూడ తప్పనిసరిగా ఈ ఇంటిపన్ను వుండిపోతున్నదన్నమాట. అలాగే మద్రాసు మున్సిపాలిటీ యాక్టులో ప్రక్కనున్న భూమి మీదే పన్ను వేయటానికి అనువుగా "Every building shall be assessed together with its site and other adjacent premises occupied as appurtenances there to unless the owner of the building is a different person from the owner of such site or premises." అని వుంది. అదే ఆంధ్ర ప్రాంతానికి అనువర్తించబడుతున్నది: అలాగే హైదరాబాదు మునిసిపాలిటీ చట్టంలో కూడా "The general tax shall be levied in respect of all buildings and lands in the city" అని వున్నది. దానిలో కూడ కొన్ని exceptions- కమ్యూనల్ లాండ్సుకు గవర్నమెంట్ own చేసే landsకి వుండకూడదని-ఇచ్చారు. Private people ఆ lands ను own చేస్తే దాని మీద tax వేస్తారు. అందువల్ల ఈ నాన్ ఎగ్రికల్చరల్ లాండ్ యాక్టు తెచ్చి double tax వేయటం జరుతున్నది. ఆ విషయం 14వ క్లాజులో తెలుపబడింది. "Nothing contained in law or in any rules, notifications and orders in force immediately before the commencement of this Act relating to the assessment, levy and collection of revenue or ground rent" అని వున్నది. Ground rent అనేది ఇంతకు ముందు ఏ శాసనంలో వున్నా, దానికి, ఇందులో వున్న matters కు proceedingsకు సంబంధంలేదని చెప్పారు. ఇప్పుడు ఇండ్లమీద, స్థలాలమీద ground rent collect చేయటానికి ఈ Non-agricultural Land Act ద్వారా వీలువున్నది. అందు

వల్ల ఈ Act వల్ల double tax పడటానికి వీలున్నదో, లేదో మంత్రిగారు తెల్పాలని కోరుతున్నాను. జమిందారి గ్రామాలలో వున్న కొన్నిటిని గ్రామ కంఠాలుగా మార్చారు. ఆ గ్రామ కంఠాలలోని భూములలో రైతులు ఇండ్లు కట్టుకోవచ్చు ఆ ఇండ్లపై పంచాయితీలు పన్నులు వేస్తున్నాయి. ఇప్పుడీ Non-agricultural Land Act ప్రకారం స్థలాలపై పన్ను వేసే అవకాశం కూడా కలుగుతున్నది. గ్రామ కంఠాలలో గల భూములలో చాలా మంది ఇండ్లను కట్టుకొంటున్నారు. పేద వారు గుడిసెలు కట్టుకొన్నారు. కేవలం గ్రామ కంఠాలలోనే కాకుండా తమ పట్టా భూములలో కూడ ఇండ్లను కట్టుకొన్నారు. వాటికి కూడా ఇది వర్తిస్తుందా అని అడుగుతున్నాను. ఈనాడు చెఱకును పండించే చోట్లలో గానుగలు వుంటున్నాయి. జిల్లాబోర్డు యాక్టు ప్రకారం కమ్మర్షియల్ పర్పస్ క్రింద వాటిపైన పన్ను వేస్తున్నారు. చెఱకు పంట నాటి నందుకు సర్చార్జి 5 రూపాయలే గాక సెస్‌తో పాటు కలిపి మొత్తం రు. 6-9-0 వసూలు చేయబడుతున్నది చెఱకును బెల్లంగా తయారు చేసి నపుడు దానిపై sales tax అని బండికి 30 రూపాయల వరకు వసూలు చేయబడు తున్నది. ఈ విధంగా ఎన్నో taxes వసూలు చేయబడుతున్నవి. ఇవన్నీగాక మరల ground rent కూడ collect చేసే ప్రమాదం వున్నది. అలాగే పొగాకు పండించి బారన్స్‌లో వుంచినపుడు వాటిపై కూడ పన్నువేసే ప్రమాదం వున్నది. ఇటువంటి చిన్నచిన్న వాటిని 'కమ్మర్షియల్ పర్పస్' అనే పేరు క్రిందకు తీసుకు వచ్చి పన్నువేయటం జరుగుతున్నది కనుక ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం మన గ్రామాలలో వ్యవసాయేతర కార్యాల కొరకు భూమి లేదు. ఎక్కడో కొన్ని చోట్ల వున్నా అది చాలా తక్కువ. 1% కూడా వుండదు కాబట్టి అటువంటి వాటికి అనువర్తింప చేయకుండా, double tax పడకుండా చూడాలనే నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

* శ్రీ డి. రామబ్రహ్మం (కుప్పం): అధ్యక్షా! రెవెన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన వ్యవసాయేతర భూములపై పన్ను వేసే విషయములకు సంబంధించిన చట్టము వల్ల అనేక చిక్కులు కల్గుతాయని చెబుతున్నాను. అయినా ఇది సెలక్టు కమిటీకి పోతున్నది కనుక ఆ కమిటీలోని సభ్యులకు కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. జమీందారి ఎస్టేటులోగల గ్రామ కంఠాలు జమిందార్ల స్వాధీనంలో వుండేవి. అప్పట్లో వాటికి సర్వే సెటిల్‌మెంటు వ్యవహారాలు లేవు. ఆ estates ను ప్రభుత్వం స్వాధీనపరచుకొనే సమయంలో ఆ గ్రామ కంఠాలను కూడ తమ లెక్కలలోనే చేర్చి, తమ భూముల క్రిందనే లెక్కవేసి జమిందారులు ప్రభుత్వానికి ఇవ్వటం జరిగినది. జమిందారి పాలన వున్నప్పుడు ఆ గ్రామ కంఠాలలోని భూములపై ground rent వేయబడలేదు. ఆ estates ను ప్రభుత్వస్వాధీనం అయిన తరు

వాత ఆ గ్రామ కంఠాలను విడిగా చూపలేదు కనుక వాటిపై కూడా కొన్ని పంచాయితీలు ground rent ను విధించాయి. ఈ విధంగా వాటిపై double taxes విధించటం జరిగింది. అదే విషయాన్ని మేము పంచాయితీ బోర్డుల ద్వారా ప్రభుత్వానికి అర్జీలు పంపుకొన్నాము. Industrial purpose అని పెద్దపెద్ద కర్మాగారాలు కట్టుకొంటే వాటిపై పన్నువేయాలనేది ఈ బిల్లు ఉద్దేశ్యమైనా గ్రామ కంఠాలలో వున్న భూములలో బీదవారు, కూలి నాలి చేసుకొనే పేదవారు ఇండ్లు కట్టుకొంటే వాటిపై ground rent ను పంచాయితీ వసూలు చేయటం జరుగుతున్నది. అందుచేత కూలినాలి చేసుకొనేవారు కట్టుకొన్న ఇండ్ల స్థలాలపై ఈ ground rent ను మినహాయించే విషయాన్ని ఈ చట్టంలో పొందు పర్చాలని మనవి చేస్తున్నాను. ఈ ground rent వసూలు చేయటం వల్ల చిన్నచిన్న ఇండ్లు కట్టుకొనే వారికి double tax పడినట్లుగా వుంటున్నది కనుక దానిని మినహాయించటానికి సెలక్టు కమిటీలోని సభ్యులు ప్రయత్నించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం-జనరల్): మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలను చేయదలచుకొన్నాను ఇది చాలా అవసరమైన బిల్లు. ఏనాడో తీసుకురావలసిన బిల్లు. ఇంత ఆలస్యమైనా ఇప్పటికైనా తీసుకు వచ్చినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని దానిలో ఒక విషయంతో మాత్రం నేను ఏకీభవించలేకుండా వున్నాను. 5 వేల లోపు జనాభా వుండే చిన్న చిన్న గ్రామాలను వదలివేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 25, 30 వేల జనాభాగల ప్రాంతాలలోను, పట్టణాలలోను ఇప్పుడు వున్న rate ను పెంచి, చిన్న గ్రామాలను వదిలివేస్తే మంచిదని నా ఉద్దేశము. పట్టణాలలో స్థలాల ధర ఎంత పెరిగిపోతున్నదీ మనందరకూ తెలుసు ప్రభుత్వ ఆఫీసుల కొరకుగాని, లేదా కర్మాగారాల నిమిత్తంగాని స్థలం కొనాలంటే రూపాయి విలువ చేసే స్థలం ఈనాడు 200 రూపాయల వరకు వున్నది. అందుచేత పట్టణాలలో స్థలం విలువ పెరిగిన ప్రాంతాలలో, స్థలం అమ్మబడినపుడు దానిలో కొంత పర్సంటేజి ప్రభుత్వానికి వచ్చే విధంగా అవకాశం కల్పిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. మనం హైదరాబాదు రాకపూర్వం ఇక్కడ భూములకు గల rate, ఇప్పుడు వున్న rate ను పరిశీలిస్తే ఎన్నో రెట్లు పెరిగినటు మనం చూస్తున్నాము.

ప్రతి పట్టణములోను పారిశ్రామికంగా అభివృద్ధిచెందే ప్రతి ప్రదేశము విషయములోను ఇదేమాదిరి జరుగుతున్నది. అయిదువేల లోపల జనాభా ఉన్న ప్రతి గ్రామమును ఈ పన్నుమంచి మినహాయించి మిగతా అన్ని పట్టణములలోను

విధించడము మంచిదని నా సలహా. కారణము ఏమిటంటే, పూర్వమునుంచి మనకు చూస్తూనే ఉన్నాము. గ్రామాలలో పూర్వము ఏ ఏ రేట్లు వున్నవో ఇప్పుడు కూడ సామాన్యముగా అవే రేట్లు ఉన్నవి. లేకపోతే ఎక్కడైనా ఏ గ్రామానికైనా ఏదైనా కాలువవంటిది వచ్చి, వ్యవసాయము వగైరాలు అభివృద్ధి అయితే అక్కడ ఏమైనా గజము స్థలము ఖరీదు కొద్దిగా పెరిగియుండవచ్చు కాని పట్టణములలో ఆ విధముగా లేవు. ఈనాడు ప్రతి ఒక్క పట్టణము, దాని చుట్టుప్రక్కల ప్రదేశములు చాలా భాగము స్థలములకు ఖరీదు చాలామట్టుకు పెరిగింది. పూర్వము ధరకంటే ఇప్పటి ధర ఎన్నోరెట్లు పెరిగింది. ఏమాత్రము అభివృద్ధి చెందకుండా, పూర్వము ఉన్నరేట్లే ఉన్న ప్రదేశాలలో యీ పన్నును వేయడము అన్యాయము

మరొక విషయము కొన్నిచోట్ల పూర్వము ఎప్పుడో సంపాదించి ఉంటారు. అలాంటివి ఈ దినము హెచ్చుధరలకు అమ్ముకుని లాభము పొందుతున్నవారు అనేక మంది ఉంటున్నారు. ఈ విధముగ ఉచితముగను, ఎక్కువ కష్టము లేకుండా హెచ్చు ధరకు అమ్ముకుని లాభము పొందేవారి వద్దనుంచి, అమ్మిన సొమ్ములో ఏ 20 పరసెంటో, 25 పరసెంటో ప్రభుత్వము వసూలు చేసే పద్ధతి ఈ బిల్లులో ప్రవేశ పెట్టినట్లైతే, ప్రభుత్వానికి చాలా డబ్బు రాగలదనే నా అభిప్రాయము, ఆ సొమ్ముతో పట్టణములలో అభివృద్ధి కార్యక్రమములు జరిపించవచ్చు. ప్రభుత్వముయొక్క బొక్కసములోనుంచి వ్యయపరచ వవసరముండదు. సెలెక్టు కమిటీవారు ఈ విషయములన్నీ ఆలోచించి, దీనికి సంబంధించిన క్లాజులను బిల్లులో చేర్చవలసిందిగా కోరుతున్నాను. ఇలాంటి బిల్లు ఈనాటికైనా ప్రభుత్వము తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను — సెలెక్టు కమిటీవారు నేను చేసిన సూచనలను అంగీకరిస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లును చదువగా నాకు రెండుమూడు అనుమానములు వచ్చినవి. ప్రస్తుతపు ధరలు పెరగడమువల్ల దానిమీద పన్ను వేస్తామని బిల్లుద్వారా ప్రభుత్వం చెబుతున్నది. అయితే ధరల పెరుగుదలపైన పన్ను వేస్తామనా ? లేకపోతే ఈ ధరలు పెరుగుదలవల్ల, owners కు ఎక్కువగ లాభముగ నున్నదిగనుక దానిపైన పన్ను వేస్తామనా ? లేకపోతే owners ఒక్క సారిగా అధికలాభము సంపాదించి, దానివల్ల ప్రయోజనము పొందుతున్నారుగనుక అది అరికట్టటానికి పన్ను వేస్తామనా ? ఇందులో ఏదో తెలియపరచనందువల్ల నాకు ఈ అనుమానములు కలుగుతున్నవి. వీటిని ప్రభుత్వము clarify చేయవలసిన అవసరమున్నది. తరువాత definitions ఇందులో clear గా యివ్వలేదు. కాని ఒక్క విషయముమాత్రము తెలుస్తున్నది ఏమైనావరే ప్రతి సంవత్సరము

పన్ను ఎక్కువచేస్తామని మాత్రము ఇందులో స్పష్టముగా తెలుస్తున్నది. "Agricultural and non-agricultural purposes" అని అన్నారు వీటికి definition సరిగా ఇవ్వలేదు. ఏవేవి యీ purposes క్రిందకు వస్తాయో చెప్పలేదు. Define చేసిందల్లా commercial purposes ఒక్కటే అయితే Commercial purposes క్రిందకు రానివి agricultural purposes క్రిందకు వస్తాయా అని అడుగుతున్నాను— Agricultural purposes క్రిందకు రానివి Non-Agricultural purposes క్రిందకు వస్తాయా? వీటి అన్నింటికీ clear గా definitions ఇవ్వకపోతే ముందు ముందు చిక్కులు ఏర్పడుతాయి. అందువల్ల ఈ బిల్లును అమలు పరచటము కష్టతరమవుతుంది. మిత్రుడు శ్రీ లక్ష్మణదాసుగారు un-earned income ను గురించి చెప్పార్దు నిజమే. ఇది దేశములో చాలామందికి వస్తున్నది. ముఖ్యంగా పెద్దపెద్ద ధనవంతులు, పెట్టుబడిదార్లు అనేక విధములుగ ఈ incomeను సంపాదించుకుని లాభము పొందుతున్నారు. పేదవాళ్ళు, మధ్యరకమువారు ఆస్తులు అమ్ముకుపోవడంవల్ల అడుగంటిపోతున్నారు. ఒక్క ఉదాహరణ చెబుతాను. సామాన్య కుటుంబీకుడు అప్పులబాధవల్లనో, లేక ఏదైనా అవసరముకలిగి, ఇతరత్రా డబ్బు పుట్టించుకోలేక, తనయొక్క అవసరముకొద్దీ వందకో, రెండువందలకో తనకు ఉన్న పొలముగాని, స్థలముకాని తాకట్టు పెట్టుకుంటాడు. అతని అవసరమునుబట్టి పెట్టుబడిదారుడు అధికముగ వడ్డీ అడిగి డబ్బు యిస్తాడు. కొద్ది కాలము జరుగగానే ఆ బాకీ తెచ్చుకున్నవాడు యివ్వలేని పరిస్థితిని కలిపెట్టి, తనడబ్బు తెమ్మని ఒత్తిడి చేసి, ఆ పొలముకాస్తా ఆ అప్పుక్రింద కాజేస్తాడు. ఆ విధముగ అతను ఏ నాలుగు అయిదు ఎకరములో సంపాదిస్తాడు ఆ పొలముగాని, స్థలముగాని ఏ పట్టణమునకైనా సమీపముగ్గా ఉంటే, అతను దానిని వెంటనే అమ్మి తన సొమ్ము రాబట్టుకోడు. ఆ విధముగా ఉంచి కొద్ది సంవత్సరములదాకా ఆగి, బాగా ధరలు పెరగనిచ్చి, ఎకరముల ప్రకారముకాకుండా, గజము ఒకటికి ఇంత అని, హెచ్చు ధర సంపాదించటానికి చూస్తాడు ధర పెరగనంతవరకు ఊరుకుని, ధర పెరిగిన తరువాత అధికముగ లాభము సంపాదించుకోటానికి బయలుదేరి వస్తాడు. అతనికి యీ భూమిమీద ఒక్కసారిగా లాభము వస్తుందిగనుక అతని వద్దనుంచి పన్ను వసూలు చేయడము న్యాయమే. ఈ భూమేగనుక పట్టణమునకు సమీపములో ఉంటే, ఇళ్ళ స్థలము క్రింద అతను అమ్ముకుంటే, అతను లక్షలు ఒక్కసారిగా సంపాదిస్తున్నాడు. ఈ విధముగ పేదవారు చెడిపోతున్నాడు. భాగ్యవంతుడు, పెట్టుబడిదారుడు బాగుపడుతున్నాడు. పూర్వము గజము ఒకటికి రూపాయి, అర్ధ ఉన్నది యిప్పుడు ఆరు, ఏడు, పది, పదిహేనుదాకా సాధారణ చోట్లలో పెరిగింది. ఈ లాభము అంతా

అతను ఒక్కసారిగా సంపాదిస్తాడు గనుక పన్ను వసూలు చేయవచ్చు అలాంటిది control చేయాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యము ఉంటే, నిజముగ మంచిదే ఇది వరకు ఇండ్ల స్థలములను అధిక ధరలకు విక్రయించుటను నిరోధించే నిమిత్తం బిల్లు వచ్చినప్పుడు నేనుకూడ చెప్పాను. ఏ పట్టణమును అయినా రాజధాని పట్టణముగ ప్రభుత్వము చేయగలిస్తే, దాని పరిసర ప్రాంతము కొన్ని మైళ్ళదాకా develop అవుతుందిగనుక, ఆ ప్రదేశమును declared ప్రదేశముగా notify చేయమని చెప్పాను. ఈ పద్ధతివల్ల ఆ ప్రదేశములో ధర పెరిగితే అదికూడ 'notified area' క్రిందకు వస్తుందిగనుక ఆ హెచ్చుధరకూడ అందులోనే చేరిపోతుందని అన్నాను. అలాంటి పరిస్థితి ఉన్నప్పుడు ఆ స్వంతదారుడు ఎంత హెచ్చుధరకు అమ్మకుంటాడో, ఆ హెచ్చుగా వచ్చిన సొమ్ము "un-earned income క్రిందకు వస్తుంది. దానిని ప్రభుత్వము రాబట్టుకోవచ్చు: ఇది ప్రభుత్వానికి న్యాయముగ రావలసినదే. స్వంతదారునికి పోటానికి వీలుండదు. ఈ విధానమువల్ల ప్రభుత్వానికి ఎంతోడబ్బు రావటానికి అవకాశము ఉన్నది. ఈ సొమ్ముతో ఏ పట్టణమునైనా ప్రభుత్వము అభివృద్ధి కార్యములు జరిపించవచ్చు. దీనివల్ల, ప్రభుత్వము అప్పటి కప్పుడు బాధపెట్టినట్లుకాదు. ఈ విధముగ ఒక్కసారిగా డబ్బు సంపాదించాలనే, speculative బుద్ధితో స్థలములు కొనే పెద్దమనుష్యులు పెరగరు. సామాన్య కుటుంబీకులు అస్తులు పోగొట్టుకునే అవకాశము ఉండదు. అలాంటి పెద్దమనుష్యులు ఎక్కువగడించరు అనేది ఏ వ్యాపారస్తుడుగాని, వ్యాపారముచేసే రైతుకాని ఒప్పుకోక పోవచ్చు నిజమే కాని ఇలాంటి బిల్లువస్తే డబ్బు సంపాదించాలనికాకుండా తను అభివృద్ధిలోనికి రావాలనే ఏ రైతుకూడ దీనిని వ్యతిరేకించరని నా నమ్మకము. ఈ విధముగ చేస్తే ముఖ్యంగా పట్టణములలో ఈ un-earned income అనేది ప్రభుత్వము అధికముగ రాబట్టి అభివృద్ధి కార్యక్రమములకు ఎంతైనా ఉపయోగించుకోవచ్చు. ప్రభుత్వానికి Revenue కూడ పెరుగుతుంది. ఉదాహరణలు కావాలంటే నేను అనేకమైనచోట్లు చెప్పగలను. అయాచోట్లలో ప్రక్కన ఉన్న ప్రదేశములు notify చేస్తే, ఎంతో ఉపయోగముగ ఉంటుంది. Notify చేసిన తరువాత ఎవరైనా స్వంతదారుడు అమ్మకమువేదల్చుకుంటే, అతనిని ముందుగా ప్రభుత్వానికి తెలియజేయుమనండి. ఆ విధముగచేస్తే, ఆ గ్రామాలుగాని, పట్టణములుకాని ఎంతో అభివృద్ధిలోనికి వచ్చే అవకాశము ఏర్పడుతుంది. ప్రభుత్వముకూడ అభివృద్ధి కార్యక్రమములకొరకు తనయొక్క బొక్కసములోనుంచి ఖర్చుచేయనక్కరలేదు. ఒక్కొక్క ప్రదేశములో రెండేసి లక్షలు, మూడేసి లక్షలు వచ్చే అవకాశము ఉన్నది. అది అంతా ఆ owner కే పోతున్నది. ఇలాంటి 'un-earned income' ను గురించి ప్రభుత్వము serious గా ఆలోచించవలసి ఉంటుంది.

అంతవరకు పోనక్కరలేదు. ఇక్కడ హైదరాబాదు పట్టణము చూడండి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకముందు, ఇక్కడ గజము ఒకటింటికి ఒక రూపాయికిగూడ కొనని చోట, ఇప్పుడు గజము పది రూపాయలకుపైగా అమ్ముతున్నది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన ఈ మూడునాలుగు సంవత్సరములలోనే ధర ఎంత పెరిగిందో చూడండి. Notify చేసిఉంటే ఈ సొమ్ము ప్రభుత్వానికి వచ్చేదే. ఇక్కడ ఎకరముల కొలది ఇళ్లతోబాటు తోటలు పెట్టుకొని, ఉన్నారు. నాకు తెలిసిన ఒక ఉదాహరణ చెబుతాను. ఒకచోట 16 ఎకరములు మంచితోట ఉన్నది అది ఈ హైదరాబాదు పట్టణమునకు దగ్గరలోనే ఉన్నది. దానిని పదివేలకు బేరము పెట్టితే, ఆ స్వంతదారుడు అనుమానముపడి ఇవ్వక, ఈరోజున అతను గజముల ప్రకారము ఇళ్ళ స్థలములక్రింద అమ్మకొన చూస్తున్నాడు. ఆ 16 ఎకరములమీద అతనికి ఎంత లాభము వస్తున్నదో ఆలోచించండి. ఇది అంతయు un-earned income క్రిందకే వస్తుంధికదా ! ఆ పీరియాల్లో ఎకరమునకు రు. 2-8-0 పన్ను వసూలు చేస్తున్నారు. ఇంకను రెండున్నర వేసినను ఇవ్వటానికి అభ్యంతరములేదు. ఇస్తానంటాడు. ఎందుకంటే, అతను గజముల ప్రకారము అధికలాభము సంపాదించ వచ్చుననే ఉద్దేశముతో, యింతకు మరింత పన్ను వేసినను కట్టుతానని అంటాడు. ఈ విధానమువల్ల చిన్నచిన్నవాళ్ళు మరింత చెడిపోతున్నారు. పెద్దపెద్ద వాళ్లు బాగుపడుతున్నారు. గ్రామాలలో ప్రభుత్వము ground rent వసూలు చేస్తున్నారు. పంచాయితీ బోర్డు ఇళ్ళమీద పన్నులు వసూలు చేస్తున్నది. ఇంటి స్వంతదారుడు un-employment తో బాధపడుతున్న సమయములో, ఈ రెండు పన్నులు కట్టలేని పరిస్థితి వుంటే, పన్ను కట్టలేదని పంచాయితీ బోర్డు పన్నుక్రింద అతనిని ఇంట్లోనుంచి బైటికి వెళ్ళగొట్టుతారు. దీనివల్ల unemployment తో బాటు un-occupied గాకూడ అయిపోతాడు. కాబట్టి పేదవాళ్ళ పరిస్థితికూడ ఆలోచించవలసి ఉంటుంది. పేదవాడైనను ఇళ్ళకు పన్ను యివ్వక తప్పదు అను కోండి. కాని ఈ పన్ను అనేది కాకుండా un-earned income ను గురించి ఎంతెంత లాభము వస్తున్నదో ఆలోచించి, దానిని ప్రభుత్వమునకే రాబట్టుట మంచిది. మరొక ఉదహరణ చెబుతాను. ఒక ఆసామి ఇల్లు ఎప్పుడో కట్టి ఉంటాడు. అద్దె సంపాదిస్తూ ఉంటాడు. కాని అమ్మడు అద్దె పెంచుతూ పోతాడు. ఇల్లు కట్టినప్పుడు ఎంత అద్దో, ఇప్పుడు ఎంత సంపాదిస్తున్నాడో చూడండి. అలాంటి income సంపాదిస్తున్నాడు గనుక దానిపైన ground rent వేయండి. ఎంత వేసినను ఫరవాలేదు ఏమైనను ఈ బిల్లులో definitions ఇవ్వలేదు. ఇది గాక ఏలాంటి agriculture కూడ చేయకుండా ఉన్న lands ఉన్నవి. Town develop అవుతున్నకొద్దీ వాటికి ఖరీదు పెరుగుతున్నది. వాటిని హెచ్చు ఖరీదుకు

అమ్మితే owner కు డబ్బు ఎంతో వస్తున్నది. ఆ డబ్బు అంతా అతను కష్టపడకుండా సంపాదించినట్లే అవుతుంది. అలాంటి దానిమీద పన్ను తీసుకోవడం అనే పద్ధతి correct కాదని నా అభిప్రాయము. Towns కు దగ్గరగా ఉన్న agricultural lands ను declare చేయడానికి అవకాశము ఉన్నది. అవి notify చేసి declare చేస్తే ఇబ్బంది ఏమి ఉండదు. Declare చేసిన భూములతోబాటు ఖరీదు పెరిగితే అప్పుడు వచ్చిన సొమ్ము ప్రభుత్వానికి రాబట్టుకోవచ్చును గనుక ఇదికూడ ఆలోచించదగ్గ విషయము అని అంటున్నాను. తరువాత మరొక ముఖ్యమైన విషయము ఒకటి ఉన్నది. Non-agricultural lands అంటే ఏమిటో తెలుపలేదు. కాని commercial purposes అంటే ఏమిటో బిల్లులో వ్రాశారు బాగానే ఉన్నది. Commercial purposes కు ఉపయోగించకుండా ఉన్న భూములు ఉన్నవి. అవి అన్నీ ఖాళీగానే ఉంటున్నవి. దున్నదమునకూడ లేదు. ఆలాగు దున్నకుండా ఉండే ఖాళీ భూములు non-agricultural క్రిందకు వస్తాయా? అలాగైతే ఇవి అన్నీకూడా దాని క్రిందకు వస్తాయన్న మాటే. అంతే కాకుండా, ఒకతను ఒక చిన్న దుకాణం పెట్టుకొంటాను అనుకొండి, లేదా పోతే, non agricultural purposes కు కాకుండా, ఏవో seedlings పెడతాడు అనుకోండి. అది agricultural purpose అవడానికి వీలులేదు. అది direct agriculture కాదు, indirect agriculture. ఎవరో ఎక్కడో ఏదో చేయబోతుంటె వీరు చేసేటటువంటి దానికి ఏమి అవుతుందనేది definition లో సరిగా లేదు. అది definition లో పూర్తిగా లేకుండాపోతే, ఆ taxation officer arbitrary గా తన ఇష్టం వచ్చినట్లు చేస్తాడు. ఎందుకంటె, ఆ రెండులో మధ్యలో ఉన్నటువంటి స్థలాన్ని అతనికి అప్పజెప్పుతున్నాము. Agriculture అనే subject బహుశా Schedule of Indian Constitution లో ఉన్నదేమోగాని, ఆ purposes ఏవో, agricultural land అనేది మాత్రము define చేసినట్లు లేదు. దీంట్లో నేను పొరబాటు పడినానేమో, అట్లైనా ఉంటె, మంత్రిగారు correct చేస్తే నాకేమి అభ్యంతరంలేదు. దీంట్లో ఈ విధంగా ఉన్నది "Non-agricultural lands" means lands which, for any purpose other than agriculture, are intended or reserved for such use." దాంట్లో "other than agriculture" అంటే ఏమిటో తెలియడంలేదు. ఇదికాదు ఇదికాదు, ఇదికాదు అనే నేతి సిద్ధాంతం మాదిరిగా ఉంది. కనుక ఆ definition ఏదో clear గా ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఈవరకుంగా ఇట్లాగే vacuum గా వదలిపెట్టినట్లయితే arbitrary గా encroachments జరుగుతాయి. గవర్న

మెంటుకు డబ్బు కావాలనే ఉద్దేశం ఉన్నది గనుక ఇప్పుడు developments విషయంలో earned income ఉన్నవాళ్ళ దగ్గర వసూలు చేయవచ్చు. వాళ్ల ప్రయోజనం పొందుతున్నప్పుడు, మనంకూడా దానిల్లో ప్రయోజనం పొందడానికి ఎప్పుడూ అభ్యంతరం లేదు వాళ్ళ వద్దనుంచి తీసుకోవచ్చు, అయితే, మనకు అధికారం ఉన్నదా లేదా అనే ప్రశ్న రావచ్చు Speculation పెరిగేటట్లయితే, దానిని అరికట్టడానికి ఈ బిల్లు పెట్టారు. speculation ను అరికట్టడానికి పెట్టినటువంటి బిల్లుకు అధికారం ఉన్నప్పుడు ఈ speculation లో వచ్చేటటువంటి ప్రయోజనం ఇంతకంటె ఎక్కువ వచ్చేటట్లయితే, ఇది notified areas లో certain purposes కు అని, notify చేస్తాము. కనుక ఆ notified areaలో మీకు తీసుకోవచ్చు. దానికేమీ అభ్యంతరం లేదు. గవర్నమెంటు ఎప్పటికికూడాను, ఏ areas కిక్రింద అయినాసరే, ఇది certain purpose కోసమని మేము notify చేస్తున్నాము, గనుక ఆ notified area లో మాకు అధికారం ఉన్నదని చెప్పవచ్చు. కాని లేదా వచ్చేటప్పటికల్లా, మేము గవర్నమెంటుకు కంట్రోలుకు తీసుకోవద్దు అని చెప్పేటట్లయితే, చిక్కేమి ఉన్నదో చెప్పండి. అందువల్ల ఆ విధంగా చేసేటట్లయితే, ఉపయోగం అవుతుంది కనుకనే యీ definition సరిగా ఉండవలసిన అవసరం ఉన్నది. బిల్లుయొక్క spirit acceptable గా ఉన్నది గాని, wording అంతా చాలా చిక్కులతో కూడుకొని యున్నది. అందువల్ల దాని spirit కాదంతే అది కాస్తా evaporate అవుతుందేమోనని భయము అవుతోంది. Wording ఒప్పుకొందామా అంటే ఇరుకుల్లో పడతామేమో నని పిస్తుంది. కనుక దీనిని వీలైనంతవరకు drop చేస్తే బాగుంటుంది. అయినప్పటికినీ, దీని Select Committee కి refer చేయాలన్నారు కాబట్టి, వారి అభిప్రాయాలు ఏవిధంగా ఉంటాయో చూస్తాము, కనుక దీనిని Select Committee కి పంపిస్తాము అన్నంతవరకు అంగీకరిస్తున్నాను.

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డి పాలెం—జనరల్) :- అధ్యక్షా, ఇదివరకే ఈ వ్యవసాయేతర భూములని చెప్పి, ఈ రకంగా ఒక వేరేచట్టము లేనప్పటికి కూడాను unassessed land గా ఉండేటటువంటివాటిని ఇతర purposes కు ఉపయోగించుకొన్నప్పుడు, వాటి మీద పన్నులు వేస్తున్నారు. అంతేగాకుండా commercial purposes అన్నప్పుడు ఎవరైన private గా ఒక మిల్లు పెట్టుకోవచ్చు; ఇంకేదైనా వ్యాపారానికి సంబంధించినటువంటిది పెట్టుకోవచ్చు అటువంటివాటిమీ ఏదో ఒక రకమైన పన్నులు వేస్తున్నారు. అంతేకాకుండ private గా ఇల్లు కట్టుకొన్నటువంటి వారి నుంచి ఇంటిపన్ను వసూలు చేస్తున్నారు. ఆ ఇంటిస్థలం ఖరీదుమీద, ఆ building

ఖరీదుమీద value కట్టి, దానిపైన ఇంటిపన్ను వేస్తున్నారు. లేక ఆ house rentను బట్టి పన్ను వేస్తున్నారు. ఇంటిపన్ను వేసేటప్పుడు. ఆ యింటిసళం దృష్టిలో ఉంటుందని అనుకొంటాన్ను—అటు బాడుగను లెక్కవేసుకొన్నా, ఇళ్ళ ఖరీదు దృష్టిలోనే ఉంటుంది; కాని ఇప్పుడు కొంతమంది ఏ విధమైన ఇళ్ళుగాని మరేవిగాని కట్టుకోకుండా idle గా కొన్ని వందల సెంట్లు ఉంచుకొని, తరువాత దానికి ఎక్కువ ధర వచ్చినప్పుడు దానిని అమ్ముకొనేటటువంటివారిమీద వేస్తారా అంటె ఆటువంటిదేమీ దీంట్లో ఎక్కడా కన్పడడం లేదు. ఇప్పుడు ఇక్కడ హైదరాబాదులో, అక్కడక్కడ ఎకరం, 2 ఎకరాలు, 3 ఎకరాలు ఇళ్ళ స్థలాలక్రింద ఉపయోగించకుండా ఉండేవి ఉన్నాయి. అటువంటివాటిమీద పన్ను వేసేదానికి దీంట్లో ఏమైనా అవకాశం ఉన్నదా అంటే లేదు అందువల్ల ఇప్పుడు దీనిని ఎవరిమీద పన్ను వేయడానికిగాను ప్రతి సెంటుకు ఇంత అని వేయడానికి నిర్ణయించారు అనేది తెలియడం లేదు ఇప్పుడు దీనిని అమలుజరిపితే, చిన్నఇళ్లు కట్టుకొన్నటువంటి పేదలమీద, వారు ఇప్పుడు కట్టేటటువంటి పన్నుగాక, మళ్ళీ పన్ను విధించేటటువంటి అవకాశం ఏర్పడుతుంది. ఇదివరకే పంచాయితీ చట్టములో ఆదాయం లేనటువంటివాళ్ళకు పన్ను మినహాయించవచ్చునని ఉన్నది. కాని అటువంటిది దీంట్లో మాత్రం ఏమీ చెప్పలేదు. అసలు ఇదివరకే ఏ విధమైన పన్నులు కట్టుకొనేటటువంటి తాహతులేని వాళ్ళమీద మునిసిపాలిటీగాని, పంచాయితీగాని ఏదో ఒక విధంగా పన్నులు వేస్తూనే ఉన్నది. అటువంటి వాళ్ళమీద మళ్ళీ పన్నుపడే అవకాశం దీనివల్ల ఏర్పడుతున్నది. ప్రభుత్వం ఒక ప్రక్కన పేదలను మినహాయించవచ్చునని ఆ చట్టములో చెప్పినప్పటికీనీ, ఆటువంటిదేమీ దీంట్లో లేకుండా మళ్ళీ ఆ పేదవాళ్ళమీదే పన్నుపడే విధంగా ఈ బిల్లు తీసుకువచ్చారు. లేకపోతే, ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం ఏమిటో కన్పడడంలేదు. ఉండేటటువంటి ఆస్తివిలువపైన విధించడానికి ఏమీ ఇందులో చెప్పలేదన్నమాట Population ను బట్టి దీంట్లో gradedగా పన్ను పెట్టారు. పోనీ సామాన్యమైనటువంటి ప్రజలకు ఎవరికి దీనివల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేటటువంటి వాళ్ళపైననే వేస్తాము అన్నట్లయితే బాగుండేది. కాని అటువంటిదేమీ ఈ బిల్లులో లేదు. హైదరాబాదు సిటీలో నివసిస్తూ ఉద్యోగంలో ఉండి వచ్చే ఆదాయం చాలక అవస్థ పడుతున్నవాడు ఇక్కడ ఉండేటటువంటి జీవిత ప్రమాణాన్ని అనుసరించి జీవితము గడుపుకోలేకుండా ఉండేవాడి పరిస్థితి ఒకేరకంగా ఉన్నది; అదే రకంగా గ్రామాలలో పేదలుగా ఉండేవాళ్ళ పరిస్థితికూడా ఉన్నది. అందువల్ల graded గా tax పెట్టాలంటే ఆదాయంమీద graded గా పెట్టాలిగాని, జనాభానుబట్టి graded గా పెట్టినందువల్ల, పెద్దపెద్ద వాళ్ళకు ఏ విధంగాను ఎక్కువ పడేదానికి అవకాశంలేదు. అంతేగాక చిన్నవాళ్ళకు,

ఇప్పుడు ఉండే పన్నులుకూడా కట్టుకోలేనటువంటి వాళ్ళను మినహాయించే అవకాశము లేదు. అందువల్ల ఎప్పటికీకూడా, ఈ graded tax అనేది ఆదాయాన్ని బట్టి ఉండాలి. అటువంటివేమీ లేకుండా ఈ బిల్లు తీసుకువచ్చారు. ఇప్పుడు తెలంగాణాలో ఒక రకంగా ఉన్నది ఆంధ్రలో అనేక regulations బట్టి tax వసూలు చేస్తున్నారు. గనుక దీనినంతా consolidate చేయబోతున్నామని చెప్పారు అది తప్ప ఇంకొక విధంగా చెప్పలేదు. దీనినిబట్టి చూస్తే పడినవాళ్ళమీదే మళ్ళీ double tax పడే అవకాశం కన్పిస్తున్నది. ఆ విధంగా, ఇదివరకు ఇళ్లకట్టుకొని పన్నులు చెల్లించే వాళ్ళమీద ఇటువంటిది పడే అవకాశం లేదు అన్నట్లయితే ఆ మాట ముందుగానే ప్రభుత్వము చెప్పియుండవలసినది. కాని అటువంటిదేమీ చెప్పలేదు. అందువల్ల ఇప్పుడు ఉండే పన్నులమీద మళ్ళీ పన్నులు వేయడం అనేది భావ్యంకాదు. ఇప్పుడు agricultural lands మీద ఉన్నటువంటి పన్నులు శాస్త్రీయంగాలేవు. వాటివి మార్చవలసిన అవసరమున్నదనేది అందరు కోరుతున్నటువంటి విషయమే. దానికొరకు ప్రభుత్వం అనంతరామన్ కమిటీని వేసింది వారు పరిశీలనచేసి ఏవో సూచనలుచేశారు. అవి ఏవిధంగా implement చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విధంగా ఇదివరకు వేసినటువంటి పన్నులే అశాస్త్రీయంగా ఉంటున్నప్పుడు ఇప్పుడు మరల వ్యవసాయేతర భూములమీద ఈ పన్నులు వేస్తున్నామని చెప్పుతున్నారు. అసలు ఇప్పుడు ఎటువంటి ఆదాయము రానటువంటి భూములు కొన్ని ఉన్నాయి. ఫలానా purposes కు ఉపయోగిస్తేనే అనేది లేకుండా దేనికైనాసరే ఉపయోగించాడుకొబట్టి పన్ను వేయాలని చెప్పబడింది; దానిని ఉపయోగించినందువల్ల ఏదైనా ఆదాయం వచ్చిందా లేదా, లేక ఇతర విధాల దానివల్ల ఏదైనా benefit పొందుతున్నాడా అనేటటువంటి consideration లేదన్నమాట. వ్యవసాయపు భూములమీదనే Betterment Act ప్రకారంగా, అతడు ఆ అభివృద్ధివలన లాభము పొందినప్పుడే ఆ పన్ను వేయాలనేది అంగీకరించాము. కాని ఇక్కడ మాత్రం అసలు అతడు లాభము పొందాడా లేదా అనేది లేదు. ఏ రకమైన స్థలం ఉన్నప్పటికినీ, దానిమీద ఎంత ఆదాయం వస్తుంది అనేది లేకుండా, అక్కడ జనాభానుబట్టి, graded గా ప్రతి వాళ్ళమీదను, ఇదివరకు వాళ్ళు కట్టుకొనే పన్నులు గాక, మళ్లీ పన్నులు వేసేటటువంటి అవకాశం దీనివల్ల వస్తుంది. అందువల్ల దీనికి సరియైన వివరణ ఇచ్చి సరియైన పద్ధతులలోనైనా తీసుకురండి, లేదా దీనిని ఉపసంహరించుకొనండి అని చెప్పుతున్నాను. ఇప్పుడు నేను చెప్పినట్లుగా city లోగాని గ్రామాలలోగాని ఎక్కువ ఆదాయం వచ్చేటటువంటి కొంత భూమిని, ఇళ్ళస్థలాలు గానో, మరి దేనికో అట్లే ఉంచిపెట్టి, దానిమీద ప్రభుత్వానికి ఏలాటి పన్నులు చెల్లించకుండా, దానికి ధరలు బాగా వచ్చినప్పుడు అమ్మకొని ఎక్కువ ఆదాయాన్ని తీసు

కొనేవాళ్ళు ఉన్నారు. అటువంటివాళ్ళమీద ఏమి పన్ను పడడం లేదు. ఇప్పుడు ఏ మైకాగనులదగ్గరనో కొంత భూమి ఊరికే ఉండేటట్లయితే, దానిమీద dead rent అని వసూలు చేస్తున్నారు. ఆ విధంగానే ఏదైనా ఎక్కువ భూమిని ఊరికే idle గా పెట్టినట్లయితే, దానిపైన కొంత పన్ను వేయవచ్చు. కాని ఆ విధంగా వేయడం లేదు. కనుక ఇతర purposes అని లేకుండా ఇంత భూమికిపైన ఉంటే, దానిని ఏ విధంగానూ ఉపయోగించకుండే ధరలు పెరిగినప్పుడు, ఆదాయంకోసం దానిని అట్లేఉంచిపెట్టుకొన్నప్పుడు, అటువంటిదానిమీద minimum శిస్తు ఇంత కట్టాలని, ఆ విధంగా ఉన్నవాళ్ళమీద శిస్తు కట్టగలిగిన వాళ్ళమీద వేసేటట్లయితే ఏమీ అభ్యంతరం లేదు. అంతేగాని ఇప్పుడు ఉన్నటువంటి పన్నులే చెల్లించలేనటువంటి వాళ్ళమీద వేయడంమాత్రం న్యాయం కాదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ కె. కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) : అధ్యక్షా, ఈ బిల్లులో కొన్ని ముఖ్య విషయాలు ఆలోచించవలసి యున్నది. ఇందులో definition గురించి చాల అవకాశం ఉన్నదని, ఇంకా స్పష్టంగా ఉండాలని చాలమంది గౌరవ సభ్యులు చెప్పారు. ఇంకా అనేక విషయాలు ఈ బిల్లులో చేర్చవలసి యున్నందున ఇప్పుడు బిల్లును withdraw చేసి, తరువాత ఒక comprehensive bill ను తీసుకు రావడం అవసరమే మోనని నాకు తోస్తున్నది. చాల సంవత్సరాలుగా ప్రభుత్వానికి — పంచాయతీలలో, మ్యునిసిపాలిటీలలో, పెద్దపెద్ద టౌన్సులో ఉండే భూములు ప్రైవేటువిగాని, గవర్నమెంటువిగాని, వాటిని ఏ విధముగా ఉపయోగించి ప్రభుత్వమునకు వచ్చే రెవిన్యూను అభివృద్ధి చేయవలెను—అనే ఆలోచన ఉన్నదిగాని ఇంతవరకు అటువంటి వరుమానము వృద్ధిచేసే ప్రయత్నము జేయలేదు. మద్రాసులో ఒకప్పుడు కార్పొరేషన్ ముందుగా నోటీసుయిచ్చి ఎకరం రు. 100/–లకు తీసుకొన్న భూమి ఉన్నది. ఈ దినం అదే ఎకరం ప్రక్క భూమి 30 వేల మొదలు 40 వేలవరకు అమ్ముతున్నారు. అదేవిధంగా పెరిగి పెద్దవవుతున్న గ్రామాలలో, టౌన్సులో, ప్రైవేటు భూములు, సర్కారు భూములు హెచ్చు వెలకు పోతున్నవి. ఆ విషయముగురించి కొంతమంది ఇదివరకే చెప్పియున్నారు. ఎంత హెచ్చుగా వెల ఉంటుందో assess చేయుటకు, ఈ వరుమానములో ప్రభుత్వమునకు పోవలసిన భాగము ఎంత, మ్యునిసిపాలిటీలకు పోవలసినది ఎంత, అనేది దీర్ఘంగా ఆలోచించవలసియున్నది. టౌనుయొక్క అభివృద్ధినిబట్టి భూమి వెల పెరుగుతూ వుంటుంది. ఆ అభివృద్ధికి కారణం — ఆ మ్యునిసిపాలిటీగాని, ఆ పంచాయతీ బోర్డుగాని అయివుంటుంది. ప్రభుత్వంకూడ గ్రాంటు యివ్వడం వల్ల, యితర అభివృద్ధి కార్యక్రమాలు చేయుటవల్లకూడా పంచాయతీలు, టౌనులు అభివృద్ధి చెందుతున్నవి. కాబట్టి, ప్రభుత్వానికికూడ పన్నులో కొంతభాగం

రావలసివస్తుంది-అది ఎంతభాగము రావాలనేది దీర్ఘంగా ఆలోచించవలసియున్నది దీనికి గ్రౌండ్‌రెంట్ ఎంతవరకు ఉపయోగపడుతుందో చెప్పలేను. కొన్నికొన్ని టౌన్సులో భూమిని ఏవిధంగాను ఉపయోగించుటలేదు, బీడుపెట్టి ఉంచారు టౌన్ పెరిగినప్పుడు non-agricultural purposes కు అమ్మితే ఎక్కువ ధర వస్తుందని ఆ భూమిని ఏ purposes కొరకు వాడకుండా ఉంచినారు ఊరికే ఉంచడం ఎందుకని కొందరుమాత్రం agricultural purposes కు ఉపయోగిస్తున్నారు. చాలమంది, టౌను పెరిగినప్పుడు industrial purposes కు ఉపయోగించాలని, ధర పెరుగుతుందని చూస్తున్నారు ఈ బిల్లులో definition స్పష్టం చేయకపోతే అనేక కష్టాలు కలుగుతాయి. ప్రతి గ్రామం పంచాయతీ అవుతోంది; వ్యాపారం పెరుగుతోంది-వ్యాపారం పెరిగేటప్పుడు తన భూమిలో ఒకడు ఇల్లు కట్టుకొంటాడు. ఆ ఇంటికి భూమి ఎక్కువఉంటుంది, కాంపౌండ్ హెచ్చుగా ఉంటుంది. ఈ బిల్లులో definition సరిగా లేకపోతే, ఇంటికి సరిపడిన భూమికిగాక, కాంపౌండ్‌లో ప్రక్కనఉన్న భూమికంతటికీ పన్ను వేస్తామంటారు. ఈ బిల్లులో ఒక సెంట్ అని అన్నారు. సెంటు అంటే పోర్షన్‌యొక్క భాగంకూడ సెంటుఅని అనుకోవచ్చు. ఇటువంటి లోటుపాట్లు ఎన్నో ఉన్నవి. ఏ loophole ఉన్నప్పటికీ, దానిని అనేకమంది అనేక విధాలుగా ఉపయోగిస్తారు. Litigation పెరుగుతుంది. కనుక ఇప్పుడు ఈ బిల్లును withdraw చేసి comprehensive గా తెచ్చే ఆలోచన చేయకపోయినా, సెలెక్టు కమిటీలోనైనా మంత్రిగారు ఈ విషయాలన్నీ ఆలోచించి స్పష్టమైన definition తో బిల్లును రూపొందించాలని కోరుతున్నాను.

*శ్రీ యన్. వెంకయ్య (అద్దంకి) : అధ్యక్షా, ప్రభుత్వం నేడు ఎన్నో రకాల పన్నులు, ఎన్నో రకరకాల రూపములతో విధించుట ప్రారంభించారు. దీనివల్ల జనసామాన్యము ఎంత బాధపడుతున్నదో, ఆ బాధలు ప్రభుత్వానికి కనిపించుటలేదో, వారి మొరలు వినిపించుటలేదో, తెలియుటలేదు. వరుసగా పన్నులు విధించుకుంటూ పోయేదానికంటె, ఏదో ఒక పన్ను రూపాయికి రూపాయవేసినా బాగుంటుందిగాని, రకరకాల పన్నులు వేయుటవల్ల లెక్కలలోకూడ ఎలాంటి బాధలు కలుగుచున్నవో ప్రభుత్వము అర్థము చేసుకొనవలెనని మనవిచేస్తున్నాను. పైగా వికేంద్రీకరణము చేయుటవల్ల ప్రజలకు ఎక్కువగా అవకాశములు యిస్తున్నామని గొప్పగా చెప్పుకొంటున్నారు. కాని గ్రామ పంచాయితీలలోగాని, సమితిలలోగాని, ఇతర స్వపరిపాలనా సంస్థలలోగాని ఆదాయవనరులు కల్పిస్తున్నారా? అది లేకుండా ఏదో "మీరు చేసుకొనుటకు అవకాశము యిస్తున్నాము" అని చెప్పుటలో

అర్థమున్నదా ? ఈ రోజున గ్రామ పంచాయితీలలో ఇండ్లపన్నులు, ఇతరపన్నులు, అనేకం పెంచుకొనవలసిన అవసరం ఉన్నది. అలాగే మ్యునిసిపాలిటీలుకూడ తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకొనవలసిన అవసరం ఉన్నది. అందుకొరకు వారు పన్నులు విధించి రాబట్టుకొనుటలో అర్థము ఉంటుందేమోగాని ప్రభుత్వం మరల యింకొక రూపంగా, ఇండ్లు కట్టుకొనేచోట. పారిశ్రామిక ప్రదేశాలలో పన్నువేయుట విపరీతముగా ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈనాడు మనదేశం పారిశ్రామికంగా వెనకబడిఉన్నది. అందులో గ్రామాలు వ్యాపారంలో మరీ వెనకబడి ఉన్నవి. అటువంటప్పుడు ఈరకంగా పన్నులువేసి చిక్కులుపెడితే వారికి బాధ కాదా? అవి ముందుకు సాగుతాయా? అనేది ఆలోచించాలి. ఈ పన్నులు వ్యవసాయేతర కార్యాలకు అన్నారు. అవి ఏమిటో, వ్యవసాయ కార్యాలు ఏమిటో స్పష్టంగా నిర్వచించారా? నిర్వచించనప్పుడు కోర్టులకువెళ్ళి తేల్చుకొనవలెనా? ఆ నిర్వచనం అర్థం Oxford Dictionary లో 'కల్లాలకు' వర్తిస్తుంది. అవి ఉంటే, ఇక్కడ వేరుగా పన్నును వసూలుచేయుట మొదలుపెట్టితే, దానికొరకు కోర్టుకు వెళ్ళవలెనా? అందువల్ల ఏఏపన్నులు వ్యవసాయేతర కార్యాలకో, ఏఏపన్నులు వ్యవసాయ కార్యాలకో, స్పష్టంగా నిర్వచనం చేయాలి. ఈరోజున అనేక బారన్లు, కోష్ఠాలు పొలాలలోకట్టినవి ఉన్నవి. బారన్లలో పొగాకు గ్రేడింగ్‌కొరకు విశాలంగా పాకలువేసుకొని ఉన్నారు. పశువుల పాకలు ఉన్నవి. ఏవి వ్యవసాయానికి సంబంధించినవి? ఏవికావు? definition స్పష్టంగా ఉండాలని రాజగోపాల్ నాయుడుగారు కూడా సూచించారు. వ్యవసాయమునకు సంబంధించిన కార్యములకొరకేకాదు, ఇంకా ఇతరమైన విషయాలకుకూడా యీ భూములు ఉపయోగింపబడటం జరుగుతోంది. గ్రామాలలోఉన్న పేదప్రజలు గ్రామం మధ్యఉన్న భూములను అమ్ముకొని, ఆ డబ్బుతో ఊరిప్రక్కన స్థలము కొనుక్కొని ఇళ్ళు వేసుకొంటున్న పరిస్థితులుకూడ ఉన్నవి. అందువల్ల అనేకమంది పేదలే, గ్రామాలకు అవతల వ్యవసాయ భూములలో ఇళ్ళు కట్టుకోవటము జరుగుతున్నది. వారు చాలా పేదవారు. వారు అసలే ఇళ్ళు కట్టుకోలేని స్థితిలో ఉంటారు. వారిదగ్గరనుండి అటు పంచాయితీలు, ఇటు ప్రభుత్వముకూడ ఆ భూమిపై పన్ను వసూలుచేయుటం ప్రారంభిస్తే, మామూలు జనం ఆ పన్నులను భరించే స్థితిలో లేరు. కాబట్టి ఇటువంటి బిల్లు తీసుకురావటం అన్నివిధాలా అనర్థము అని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి ప్రభుత్వము వెంటనే యీ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను గ్రామాలలో లాభాలు పొందుతున్నవారిపైన పన్ను విధించాలని ప్రభుత్వం అనుకొంటే, యీ బిల్లు కాకుండా, మరొకబిల్లు తీసుకువచ్చి ఆవిధంగా లాభాలు పొందుతున్నవారిపై పన్ను వేయటానికి ప్రయత్నించండి. ఇప్పటికే, గ్రామాలలో ప్రారంభించబడిన

పరిశ్రమలపైన, వ్యాపారాలపైన పన్నులు ఉండనే ఉన్నవి. తిరిగి యీ బిల్లు ఇప్పుడు తీసుకువచ్చి. అక్కడ పంచాయితీలు పన్నులు వేసుకొనే అవకాశం లేకుండాచేసి బాధపెట్టటం సరిఅయినదికాదు ఈ బిల్లు ఏవిధంగాను ఉపయోగకరమైనది కాదు. ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయంవచ్చే అవకాశం లేదని మనవి చేస్తున్నాను కనీసం గ్రామాలనైనా యీ బిల్లునుండి మినహాయించాలని కోరు తున్నాను

*(Mr. Speaker in the Chair)*

*శ్రీ కె. వి. రంగారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వము ఎప్పుడు ఏ బిల్లు తీసుకు వచ్చినా, టాక్సు వేయడంతప్ప, వేరే పని చేయడంలేదని ఒక గౌరవసభ్యులు ఆక్షే పించారు. ప్రభుత్వము డబ్బు లేనిదేనడువదు; అన్నది వారు గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం డబ్బు లేనిదే నడువలేదు అన్న విషయం అట్లా ఉంచండి. చివరకు మన మంతా ఒకచోట సమావేశమై చర్చలు జరుపుకోవాలన్నా డబ్బు అవసరము. ప్రతి దానికీ డబ్బు అవసరము. కాబట్టి కేవలము ప్రభుత్వము డబ్బుకొరకు టాక్సులు వేసే దానికొరకే చట్టాలు చేస్తున్నదని ఆక్షేపించటము సరైనది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి: ప్రభుత్వము ఏ చట్టము రెండు ప్రాంతాలకు అన్వయింపజేసినా, జాస్తిగా ఉన్నపన్నులనే రెండు ప్రాంతాలకు అమలు జరపటం జరుగుతున్నది. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువపన్ను ఉంటే, దానిని ఆంధ్ర ప్రాంతానికి అన్వయింపజేయటం జరుగుతోంది. ఆంధ్రప్రాంతంలో ఎక్కువ పన్ను ఉంటే, దానిని తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయటం జరుగుతోంది; అని నేను చెప్పాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి: ప్రభుత్వము టాక్సులు వేయటము చాలా అవ సరము. ప్రజా ప్రభుత్వములో, ప్రజా సౌకర్యాలు ఎంత హెచ్చుగా కావాలంటే, అంత ఎక్కువ టాక్సు వేయవలసి ఉంటుంది. మంత్రులు, ఏదో తంత్రించేసి, మంత్రంవేసి డబ్బు తీసుకువచ్చే అవకాశం లేదు; అన్నది గౌరవసభ్యులు తెలుసు కోవలసిన విషయము.

"ఎగ్రికల్చరల్ లాండ్" అనేదానికి డిఫినిషన్ ఇవ్వబడలేదని ఒక గౌరవ సభ్యులు విమర్శించారు; అనేక సందర్భాలలో "ఎగ్రికల్చరల్ లాండ్"కు నిర్వ చనము చెప్పబడింది. ఏది ఎగ్రికల్చరల్ లాండ్ అగునో రెవిన్యూ రికార్డులో స్పష్టంగా ఉన్నది. కాబట్టి ఇప్పుడు అదనంగా ఎగ్రికల్చరల్ లాండ్‌కు డిఫినిషన్ ఇవ్వనక్కరలేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : "ఎగ్రికల్చరల్ లాండ్"కు డిఫినిషన్ ఎక్కడ చెప్పబడిందో మాకు తెలియదు. మంత్రిగారు రెవిన్యూ రికార్డ్సులో ఉన్నది అంటున్నారు. అందులో ఏమి ఉన్నదో మంత్రిగారు చెబితే బాగుంటుంది

మిస్టర్ స్పీకర్ : మనం పాస్‌చేసిన అనేక బిల్సులో, అనేక సందర్భాలలో "ఎగ్రికల్చరల్ లాండ్"కు డిఫినిషన్ ఇవ్వటం జరిగింది. ప్రతి యాక్టులోను ఎగ్రికల్చరల్ లాండ్‌కు డిఫినిషన్ ఉన్నది.

శ్రీ కె. వి. రంగారెడ్డి : తెలంగాణాలో రెవిన్యూయాక్టు ఉన్నది. అందులో నియమాలు ఉన్నవి, కొట్టములు మొదలైనవి, ఎగ్రికల్చర్ లేబర్, ఎగ్రికల్చర్ పర్పస్‌కొరకు అక్కడ భూస్వామికి ఉండబడిన ఇండ్లు—ఇవన్నీ ఎగ్రికల్చర్‌కు సంబంధించినవి అని అందులో ఉన్న డిఫినిషన్‌లో ఉన్నవి. ఆంధ్రలో ఏవిధంగా ఉన్నదో తెలియదు. ఇప్పుడు ఆంధ్ర తెలంగాణాకు కలిపి ఒకే యాక్టు చేస్తున్నాము గనుక, దీనిని గురించి వివరంగా ఆలోచించి అవసరమైన విధంగా చేసుకోవచ్చును. ఈ బిల్లు సెలక్ట్‌కమిటీకి పంపబడుతున్నది. అక్కడ అవసరమను కొంటే, మనకు ఉపయోగ పడేవిధంగా సవరించుకోవచ్చును. అది ఏమంత పెద్ద విషయంకాదు. ఇప్పుడు తిరిగి ప్రత్యేకించి "ఎగ్రికల్చరల్ లాండ్"కు డిఫినిషన్ ఇవ్వనక్కరలేదనే ఉద్దేశంతో, ఈ బిల్లులో డిఫినిషన్ ఇవ్వక పోవటం జరిగింది. అది అంత ఆక్షేపణకరమైన విషయము కాదని మనవిచేస్తున్నాను.

కొట్టం కట్టుకుంటే, దానికి టాక్సు వేస్తారని ఒక గౌరవ సభ్యులు చెప్పారు. కొట్టంకట్టుకుంటే టాక్సువేయరు. నాన్ ఎగ్రికల్చరల్ పర్పస్‌కొరకు బిల్డింగ్ కడితే, ఆ బిల్డింగ్‌పై పూర్తిగా టాక్సు వేయరు. ఎంత ఏరియాలో ఆ బిల్డింగ్ ఉంటుందో అంతవరకు టాక్సు వేస్తారని తెలంగాణా యాక్టులో స్పష్టంగా ఉన్నది. అదేవిధంగా ఆంధ్రలో కూడ ఉన్నదని అనుకొంటాను. లేకపోతే, అక్కడ ఉన్నదానిని సవరించి, అక్కడా (ఆంధ్రలో) ఇక్కడా (తెలంగాణాలో) కూడ ఒకేవిధంగా అన్వయించే ట్లు మనం సవరించవచ్చును.

దారాఖాస్ (స్పెషల్ ఎసెస్‌మెంట్) ప్రభుత్వం వేయటమే కాకుండా, మునిసిపాలిటీ వారు కూడ టాక్సు తీసుకొంటున్నారు అని ఒక గౌరవసభ్యులు ఆక్షేపణ చేశారు. మునిసిపాలిటీ వారుకూడ టాక్సు వేయవలసివస్తే, చట్టంలో ఆవిధంగా వారు టాక్సు వేసే అవకాశం కల్పించ బడింది. ఎందుకంటే మునిసిపాలిటీ పర్పస్ వేరు. ఎగ్రికల్చర్ పర్పస్ వేరు. మునిసిపాలిటీస్ వారు ప్రజలకు కొన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నారు. అందుకొరకు వారు టాక్సువేసి డబ్బుతీసుకోవలసిన అవసర

మున్నది. ఎగ్రికల్చర్‌కు సంబంధించిన భూమి ఎగ్రికల్చర్‌కు ఉపయోగించకుండా వేరే పర్పస్‌కొరకు ఉపయోగిస్తున్నారు కనుక దానికొరకు ప్రత్యేకమైన ధారా (పన్ను) తీసుకుంటున్నారు. ఎగ్రికల్చర్‌కు సంబంధించిన టాక్స్ వేస్తున్నారు గనుక, మునిసిపాలిటీ వారిని టాక్స్ వేయవద్దు అని అంటే, మునిసిపాలిటీవారు చేసేపని ఆగిపోతుంది. మునిసిపాలిటీ చేసే సౌకర్యాలను అక్కడి ప్రజలే వ్యక్తిగతంగా చేసుకొంటే, వారు మునిసిపాలిటీస్‌కు చెల్లించే టాక్స్ కంటే, ఎన్నోరెట్లు ఎక్కువగా వారిపై భారము పడుతుంది. కాబట్టి ఈ రెండు పర్పస్‌లు వేరు. కాబట్టి యీ రెండు టాక్స్‌లను వేరువేరుగా తీసుకోవలసిన అవసరము ఉన్నది. కాబట్టి ఈ విషయంలో గౌరవ సభ్యులు చేసిన ఆక్షేపణ సరైనది కాదని మనవి చేస్తున్నాను.

ఇన్ని టాక్స్‌లు విడివిడిగా వేయకుండా, అన్నీకలిసి ఒకే టాక్స్‌గా వేసి ఎవరికి ఇవ్వవలసినంత వారికి ఇస్తే బాగా ఉంటుందికదా అని ఒకరు సలహా ఇచ్చారు. ఆపద్ధతికూడ మంచిది కాదని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. ఒకరు చేసే పనులలో కొంత మార్పు రావచ్చును. దానినిబట్టి వారు వేసే టాక్స్‌లలో మార్పు రావచ్చును. ఇప్పుడు, హైదరాబాదు సిటీ సమాచారము మనవిచేస్తాను. సిమెంట్ రోడ్స్‌వేసేటప్పుడు, డబ్బు ఎక్కువ ఖర్చుపెట్టవలసి వచ్చింది. అప్పుడు టాక్స్ పెంచవలసి వచ్చింది. లైట్స్ ప్రతిచిన్న సందులలోను పెట్టవలసి వచ్చినప్పుడు, దానికొరకు ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చుచేయవలసి వచ్చింది. కాబట్టి వారు ఎక్కువ టాక్స్ వేయవలసిన అవసరం వస్తుంది. అందుకొరకు వారు అదనంగా టాక్స్ పెంచుతున్నారు. లేకపోతే వారు ప్రజలకు చేస్తున్న పనులు ఆగిపోతాయి. కాని, స్పెషల్ ఎసెస్‌మెంట్ ఆ విధంగా పెరిగేది కాదు. ఆ టాక్స్ ఒకసారి నిర్ణయించబడిన తర్వాత, అదే విధంగా ఎప్పుడూ ఉంటుంది. ఎప్పుడో, 30, 40 ఏళ్ళు అయిన తర్వాత అన్నింటితోపాటు కొద్దిగా హెచ్చితే హెచ్చవచ్చును. అంతేగాని ఇది ఎప్పుడూ పెరిగేది కాదు. ఇది ఇవాళ కొత్తగా వేసిన టాక్స్ కాదు. గత 50, 60 సంవత్సరాలనుండి యీ టాక్స్ వేయబడుతోంది. ఈ టాక్స్ వేయబడినప్పటికీ, ఇది నూటికి పదిమంది మాత్రమే చెల్లించేవారు (హైదరాబాదుకు సంబంధించినంత వరకు నాకు తెలుసు) నూటికి 90 మంది యీ టాక్స్ చెల్లించకుండా తప్పించుకొంటున్నారు. దానికి కారణం ఏమిటంటే— అందుకు సరైన చట్టములేక, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్సుమీద టాక్సు తీసుకోబడుతున్నవి. సరైన ఆర్డర్‌లేక, సరైన ఏర్పాట్లులేక, ఎక్కడఎంత తీసుకోవాలో, అది సక్రమంగా నిర్ణయించబడక పోవటంవల్ల, నూటికి 90 మంది యీటాక్స్ కట్టకుండా తప్పించుకొంటున్నారు. ఆంధ్రలో కమ్మర్షియల్ ఉద్దేశ్యంతో టాక్స్ వేయబడినది. తెలంగాణాలో కేవలం పాపులేషన్ బట్టి టాక్స్ వేయబడింది. ఆంధ్రలో వ్యాపారదృష్టితో యీ టాక్స్ వేశారు. తెలంగాణాలో "కాభాకా

హెడ్‌క్వార్టర్స్‌లో ఇంత, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఇంత" అని పాపులేషన్‌బట్టి టాక్సు వేశారు. తెలంగాణాలో టాక్సు వేసేటప్పుడు కమ్మర్షియల్ ఉద్దేశ్యము (వ్యాపార దృష్టి) ఏ మాత్రము లేదు.

ఇప్పుడు రెండూ కలిసి ఒకే రాష్ట్రం అయినాయి. కనుక ఈ ఉద్దేశాలను దృష్టియందు ఉంచుకుని సాధ్యమైనంతవరకు సమానంగా వేయవలెననే ఉద్దేశ్యముతో ఈ బిల్లు తేబడింది. ఏమైనాలోపాలు ఉంటే సెలక్టు కమిటీలో సవరించవచ్చు. Amendments తీసుకొచ్చి సవరించవచ్చు. దానికేమి అభ్యంతరం ఉండదు. గౌరవ సభ్యులకు అటువంటి హక్కు ఉన్నదని మనవిచేస్తున్నాను. ప్రతి సంవత్సరము taxలు పెంచేటందుకు ప్రయత్నం చేస్తున్నారు అది ఏ ఉద్దేశ్యముతో చేస్తున్నారు అని ఎన్నో ఉదాహరణలు చెప్పి గోపాలకృష్ణయ్యగారు ప్రశ్నించారు. ఇది ప్రతి సంవత్సరము వేసేది కాదు. ఇప్పుడు క్రొత్తగా వేసినది కాదు. ఇదివరకు ఉన్నదే. ప్రతి సంవత్సరము తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరము ఎక్కువగాని తక్కువగాని వేసి తీసుకోరు. ఇప్పుడు ఈ బిల్లులో ఏది అయితే చెప్పబడ్డదో అది చట్టంఅయిన తరువాత, చట్టంలో గౌరవసభ్యులు ఏ విధంగా అంగీకరిస్తారో ఆ ప్రకారంగా ప్రతి సంవత్సరము తీసుకుంటారు. అంతేగాని ప్రతి సంవత్సరం హెచ్చించే అవకాశం యిందులో లేదు. కనుక అటువంటి సందేహం ఉండనవసరం లేదు. చాల మంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. దాదాపు అందరు. ఒక గౌరవ సభ్యులు తప్ప, యితరులు ఎవరు ఈ చట్టాన్ని వ్యతిరేకించలేదు ఆ గౌరవ సభ్యులు వ్యతిరేకించినందుకు కారణం చెప్పలేదు. ఇప్పుడు ఉన్న assessment అంతా రద్దు చేయవలెనని వారు సూచించ లేదు. చట్టం చేయవద్దు అన్నారు గాని యిప్పుడున్న పద్ధతి ప్రకారం వసూలు చేసేటందుకు బహుశః వారికి ఆక్షేపణ లేనట్లుగానే కనబడ్డది. ఇది చాల అవకతవకలుగా ఉన్నదని వారి దృష్టికి రాకపోవచ్చు. రెండు చోట్ల ఒకే విధంగా ఉండవలెననే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తేబడ్డది, అనేక మంది తప్పించుకుంటున్నారు. వాళ్ళు తప్పించుకోకుండా అందరి దగ్గర వసూలు చేయవలె. దాని వల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది అనే ఉద్దేశ్యముతో ఈ బిల్లు తేబడ్డది. ఈ బిల్లు చాల అవసరమైనది గనుక దీనిని అందరు ఏకగ్రీవంగా అంగీకరించి Select Committee కి పంపవలెనని కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"That the Andhra Pradesh Non-agricultural Lands Assessment Bill, 1959 be read a first time."

The motion was adopted.

*Sri K. V. Ranga Reddy:* Sir, I beg to move.

"That the Andhra Pradesh Non-agricultural Lands Assessment Bill, 1959 be read a Second time."

*Mr. Speaker:* Motion moved.

(Pause).

*Mr. Speaker:* The question is:

"That the Andhra Pradesh Non-agricultural Lands Assessment Bill, 1959 be read a second time."

The motion was adopted.

*Sri K. V Ranga Reddy:* Sir, I beg to move:

"That the Andhra Pradesh Non-agricultural Lands Assessment Bill, 1959 be referred to a Select Committee consisting of the following members":

1. Sri K. V. Ranga Reddi.
2. Sri N. Ramachandra Reddi.
3. Sri Madhava Rao Deshpande.
4. Sri Gopidi Gangareddi.
5. Sri Pothula Gunnaya.
6. Sri Poola Venkatramanappa
7. Sri Sheik Moula Saheb.
8. Sri Ramireddi Chandra Obula Reddy.
9. Sri Kammili Appa Rao.
10. Sri G. Narasimha Murti.
11. Sri Ravi Narayana Reddi.
12. Sri Putsala Satyanarayana.
13. Sri Vavilala Gopalakrishnayya.
14. Sri P. Rajagopal Naidu.
15. Sri N. Ramulu.

*Mr. Speaker:* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"That the Andhra Pradesh Non-agricultural Lands Assessment Bill, 1959 be referred to a Select Committee consisting of the following members."

1. Sri K. V. Ranga Reddi.
2. Sri N. Ramachandra Reddi.
3. Sri Madhava Rao Deshpande.
4. Sri Gopidi Gangareddi.
5. Sri Pothula Gunnayya.
6. Sri Poola Venkatramanappa.
7. Sri Sheik Moula Saheb.
8. Sri Ramireddi Chandra Obula Reddi.
9. Sri Kammili Appa Rao.
10. Sri G. NarasimhaMurti.
11. Sri Ravi Narayana Reddi.
12. Sri Putsala Satyanarayana.
13. Sri Vavilala Gopalakrishnayya.
14. Sri P. Rajagopal Naidu.
15. Sri N. Ramulu.

The motion was adopted.

*Mr. Speaker:* Hon. Sri K. V. Ranga Reddy will be the Chairman.

రేపు మధ్యాహ్నం నాలుగు గంటలకు సమావేశం అవుదాము.

*The House then adjourned till Four of the Clock on Saturday, the 20th February 1960.*